వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 169 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-

## పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ

# కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి...






ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి

గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ
మల్ రెడ్డి రంగారెడ్డి గారు మన పెద్ద అంబర్పేట్
మున్సిపాలిటీకి పలు అభివృద్ధి కార్యక్రమాలకు
విచేయుచున్నారు కావున వారి కార్యక్రమ వివరాలు

**05-12-2024** గురువారం ఉదయం
-ఉ **10:00** గంటల నుండి పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లోని పెద్ద అంబర్ పేట్, పసుమాల, కుంట్లూరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు
-మ **3:00** గంటలకు అబ్దుల్లా పూర్ మెట్ మండలం,పెద్ద అంబర్ పేట్, తుర్క యాంజాల్ మున్సిపాలిటీ లకు సంబందించి CMRF చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏ ఇందిరా గార్డెన్ పెద్ద అంబర్ పేట్ కావున ఇట్టి కార్యక్రమం లో పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రింట్ లక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి ఇట్లు

కొత్తపల్లి జైపాల్ రెడ్డి అధ్యక్షుల పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 169 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-




## నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు

- తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు
- హైకోర్టులో హరీశ్‌రావు క్వాష్ పిటిషన్

హైదరాబాద్,
పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హరీశ్?రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన ఫిర్యాదు ఆధారంగా

-మిగతా 3 లో

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం




- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు
- ఉద్యోగాల ఊసే లేకుండా గత పదేళ్ల కాలంలో పాలన
- యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది
- రాష్ట్రాన్నినిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారు
- వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు
- అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుంది
- ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం
- యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం
- యువ వికాసం సభా వేదికపై సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

పెద్దపల్లి,
తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా

-మిగతా 3 లో



## పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

- సాంకేతిక లోపం తలెత్తడంతో నిర్ణయం

శ్రీహరికోట,
పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా పడింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇవాళ నింగికి ఎగరాల్సిన ప్రోబా3 స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగాన్ని రేపటికి వాయిదా

-మిగతా 3 లో




## సంభాల్ టూర్ లో ఉత్కంఠ

- రాహుల్ ప్రియాంక జర్నీకి అడుగడుగునా ఆటంకం
- ఢిల్లీ సరిహద్దుల్లో భారీగా ట్రాఫిక్ జామ్
- రాజధాని నలుమూలల భద్రత కట్టుదిట్టం
- మీరాట్ ఎక్స్ప్రెస్ హైవేపై నిలిచిన వాహనాలు
- ఓ ప్రార్థన మందిరంలో సర్వే వద్దంటూ
- ఘర్షణలు అల్లర్లలో ఆరుగురు మృతి

న్యూఢిల్లీ,
దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ లో న్యాయస్థానం ఆదేశాల మేరకు ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే.

-మిగతా 2 లో



## హైడ్రా మరో కీలక నిర్ణయం

- ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరణ
- వచ్చే ఏడాది నుంచి ప్రారంభం

హైదరాబాద్,
ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరగు కొత్త ఏడాదిలో ప్రతి సోమవారం

-మిగతా 3 లో

# జాబ్ క్యాలెండర్ జాడ లేదు.




- కాంగ్రెస్ మోసాలకు తెలంగాణ జవాబు చెబుతుంది
- రేవంత్ సర్కార్ కు కేటీఆర్ హెచ్చరిక
- ఏడాది కాలంలో యువ వికాసం కాదు విలాపమే
- టిఆర్ఎస్ హయాంలోని జాబ్స్ తామే ఇచ్చినట్టు గొప్పలు
- కాంగ్రెస్ హయాంలో ఇచ్చింది కేవలం 12 వేల ఉద్యోగాలే
- ట్విట్టర్లో ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

హైదరాబాద్,
గతంలో కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేసన్లను కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిసిటీ చేసుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఏడాది కాలంలో యువతకు లభించింది వికాసం కాదని విలాపమే అని అన్నారు.

-మిగతా 3 లో




## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్

- వీడిన ఉత్కంఠ..
- అధికారికంగా ప్రకటించిన మహారాష్ట్ర బీజేపీ చీఫ్
- నేడు సీఎంతో పాటు ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల ప్రమాణం

ముంబయి,
మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది.

-మిగతా 3 లో



## తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

- ములుగు జిల్లాలో భారీ భూకంపం
- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జనం
- కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి
- ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత
- తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం
- ఏపీ, తెలంగాణలో పలు జిల్లాలో కంపించిన భూమి
- మళ్లీ భూకంపం వచ్చే అవకాశం : నిపుణులు

హైదరాబాద్,
బుధవారం ఉదయం ములుగు జిల్లాలో భూకంపం సంభవించింది. దీని ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాలపై పడింది.

-మిగతా 3 లో

## ప్రతి ఆడబిడ్డకు రూ.2,500 ఇవ్వాల్సిందే

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకూ రూ.2500 ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. గత 12 నెలల కాలానికి సంబంధించి లెక్కగట్టి బాకీపడ్డ రూ.30 వేలను మహిళల ఖాతాలో వేయాలని కోరారు. తెలంగాణ

-మిగతా 3 లో



## ఢిల్లీలో మెరుగుపడుతున్న గాలిలో నాణ్యత

ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 211గా నమోదైంది

న్యూఢిల్లీ,
గత కొన్ని రోజులుగా తీవ్ర వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అయిన ఢిల్లీ వాసులకు కాస్త ఉపశమనం లభించింది. రాజధాని ప్రాంతంలో బుధవారం గాలి నాణ్యత కాస్త మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 211గా నమోదైంది.

-మిగతా


# యూపీఐ పేమెంట్స్ చేసేవారికి గుడ్ న్యూస్




**ముంబయి** ప్రజా స్వేచ్ఛ

యూపీఐ లైట్‌కు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.5 వేలకు పెంచింది. ప్రస్తుతం ఈ మొత్తం రూ.2వేలుగా ఉంది. అలాగే, ఒక్కో లావాదేవీ పరిమితిని సైతం రూ. 500 నుంచి వెయ్యి రూపాయలకు పెంచుతున్నట్లు తెలిపింది. సత్వరమే జరిగే ఈ డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో లైట్ పరిమితిని పెంచినట్లు ఆర్‌బీఐ తెలిపింది. అక్టోబర్‌లో ఎంపీసీ భేటీ సందర్భంగా దీనికి సంబంధించి ఆర్‌బీఐ ప్రకటన చేసింది. ఎలాంటి పిన్ ఎంటర్ చేయకుండానే యూపీఐ పేమెంట్స్ చేయడానికి ఉపయోగించేదే యూపీఐ లైట్. ఈ సేవలు పొందాలంటే ముందుగా యూపీఐ లైట్ వాలెట్‌లో బ్యాలెన్స్ ఉండాలి. బ్యాంకు ఖాతా నుంచి యూపీఐ ద్వారా లోడ్ చేసుకోవచ్చు. ఆపై స్కాన్ చేసిన ప్రతిసారీ పిన్ ఎంటర్ చేయకుండానే పేమెంట్ చేయొచ్చు. యూపీఐ లైట్ విస్తృతంగా వినియోగించే వారికి ఈ నిర్ణయంతో పదే పదే లోడ్ చేసుకోవాల్సిన అవసరం తప్పుతుంది.

## తిరుమలలో ఇన్‌స్టాగ్రామ్ రీల్‌పై నెటిజన్ల ఫైర్



**తిరుమల,** ప్రజా స్వేచ్ఛ

తిరుమలకు వెళ్లే దారిలో అలిపిరి గేటు వద్ద ఓ యువతి చేసిన ఇన్‌స్టాగ్రామ్ రీల్ ఇప్పుడు భక్తులకు ఆగ్రహం తెప్పిస్తోంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న పుష్ప 2 సినిమాలోని కిస్సిక్ పాటకు ఓ యువతి అదిరిపోయే స్టెప్పులు వేస్తూ వీడియో చేసింది. ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. సదరు యువతి ఇన్‌స్టాలో పోస్టు చేసిన ఆ రీల్ వెంటనే వైరల్‌గా మారింది. కానీ అది కాస్త భక్తులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. వ్యూస్ కోసం శ్రీవారి సన్నిధిని కూడా వదలడం లేదని భక్తులు మండిపడుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో వ్యూస్ కోసం ఇలా తిరుమలలో పిచ్చి పిచ్చి వీడియోలు, ప్రాంక్‌లు చేయడం ఎక్కువైపోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం తమిళనాడుకు చెందిన ఓ ఇన్‌ఫ్లూయెన్సర్ శ్రీవారి క్యూలైన్లలో ప్రాంక్ వీడియో చేశాడు. ఆ తర్వాత మాఢ వీధుల్లో వైసీపీ నేత దివ్వెల మాధురి ఫొటోషూట్ చేయడం దుమారానికి దారి తీసింది. ఇక ఇటీవల తిరుమల మెట్ల మార్గంలో వెళ్తుండగా అదిగో చిరుత అంటూ బిగ్‌బాస్ ఫేమ్, సీరియల్ నటి ప్రియాంక జైన్ చేసిన ప్రాంక్ వీడియో కూడా వివాదాస్పదమైంది. ఇలా ఇటీవల ఇన్‌ఫ్లూయెన్సర్‌లు చేస్తున్న వీడియోలను భక్తులు గుర్తుచేసుకున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీని విజ్ఞప్తి చేస్తున్నారు

## 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**-నోటిఫికేషన్ విడుదల**

**హైదరాబాద్** ప్రజా స్వేఛ్ఛ్



రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఈనెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు ఉభయ సభలు కొలువుదీరనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేరిట అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నర్సింహాచార్యులు నోటిఫికేషన్ జారీ చేశారు. శాసనసభ, మండలి వర్షాకాల సమావేశాలను గత జులైలో నిర్వహించిన సంగతి విదితమే. ఆ తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిమాణాలు శరవేగంగా మారాయి. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఈ క్రమంలో ఈసారి అసెంబ్లీ సమావేశాలు మరింత హీటెక్కనున్నాయి. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లు, ప్రతి సవాళ్లు, ఆరోపణలు, ప్రత్యారోపణల నేపథ్యంలో జరగనున్న ఈ సమావేశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## నరేందర్‌రెడ్డి క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్,** ప్రజా స్వేచ్ఛ

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. లగచర్ల దాడి ఘటనలో ఏ1గా ఉన్న పట్నం నరేందర్ రెడ్డి.. కొడంగల్ కోర్టు రిమాండ్ విధించడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ఇటీవల పిటిషన్ వేశారు. లగచర్ల ఘటనలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరారు. పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు దాన్ని తిరస్కరించింది. బెయిల్ పిటిషన్‌పై కింది కోర్టు విచారణ జరిపి

# దిగొచ్చిన యోగి సర్కార్

**-జైల్లో పెట్టిన రైతులు విడుదల**
**-నోయిడాలో రైతుల భారీ ఆందోళన**
**- నిరంకుశత్వంపై గొంతెత్తిన రైతాంగం**
**- అవసరమైతే ఢిల్లీకి వెళ్తాం : ఎస్‌కేఎం నేతలు**




**న్యూఢిల్లీ బ్యూరో** ప్రజా స్వేచ్ఛ

యూపీలోని రైతు వ్యతిరేక యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, వృద్ధుల మీద పోలీసుల దౌర్జన్యంపై రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. యోగి సర్కార్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా బుధవారం గ్రేటర్ నోయిడాలోని యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై జీరో పాయింట్ వద్ద భారీ మహాపంచాయత్‌ను నిర్వహించారు. డిమాండ్లన్నీ సాధించే వరకు నోయిడా-ఢిల్లీ హైవేలోని దళిత్ ప్రేరణ స్థల్ వద్ద పగలు, రాత్రి ఆందోళన కొనసాగించాలని మహాపంచాయత్ నిర్ణయించింది. శాంతియుతంగా నిరసన తెలిపే వారి ప్రాథమిక హక్కును ఉల్లంఘించి మంగళవారం జైలులో పెట్టిన 160 మంది రైతులందరినీ విడుదల చేయాలని యోగి సర్కారును డిమాండ్ చేసింది. 16 గంటల తర్వాత రైతు నేతలు, రైతులు, మహిళలు విడుదలయ్యారు.

జైలు నుంచి విడుదలైన రైతులకు మహాపంచాయత్ ఘన స్వాగతం పలికింది. రైతు నేతలను భుజాలపైకి ఎక్కించుకుని రైతులు వేదిక వద్దకు తీసుకెళ్లారు. విడుదలైన రైతు నాయకులు డాక్టర్ రూపేష్ వర్మ, సుఖ్‌బీర్ ఖలీఫా, సునీల్ ఫౌజీ తదితరులు మహాపంచాయత్‌లో ప్రసంగించారు. ఏ అధికారినీ నమ్మొద్దనీ, అధికారులు రైతులను మోసం చేశారని విమర్శించారు. ఏడు రోజుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చి, రైతులను అరెస్టు చేసి జైలుకు పంపారని విమర్శించారు. రైతులకు అనుకూలంగా 10 శాతం ప్లాట్లు, భూ సేకరణ వల్ల కలిగే అన్ని ప్రయోజనాలు ఇవ్వాలని, అంతకంటే తక్కువ రైతులకు ఆమోదయోగ్యం కాదంటూ హైపవర్ కమిటీ చేసిన సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే మళ్లీ ఢిల్లీకి వెళ్తామని స్పష్టంచేశారు.

ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్ మాట్లాడుతూ.. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను అరెస్టు చేయడం ప్రభుత్వ అణచివేత విధానమనీ, రైతులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం రైతుల మనోధైర్యాన్ని విచ్ఛిన్నం చేయలేదని స్పష్టం చేశారు. అమాయక రైతులను చిత్రహింసలకు గురిచేస్తూ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రతిష్టను పోలీసులు దిగజార్చారని విమర్శించారు. రైతుల పిల్లలు దిక్కులేని వారయ్యారన్నారు. "రైతులు తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు ఇప్పుడు ఢిల్లీతోపాటు లక్నో వెళ్లాల్సి ఉంటుందా? తిండి పెడుతున్న అమాయక రైతులను జైల్లో పెట్టి అణచివేత ధోరణిని ప్రదర్శించారు. దీనిని ఎంతమాత్రమూ సహించేది లేదు" అని అన్నారు.

# మేడారంలో ప్రకృతి ప్రకోపం

**లక్ష చెట్లు విరిగినా..95 రోజుల్లో భూకంపం**



**హైదరాబాద్,** ప్రజా స్వేచ్ఛ

పచ్చని తాడ్వాయిపై ప్రకృతి కన్నెర్ర చేసినట్లు ఉంది. సుమారు లక్ష చెట్లు కూలిన .. 95 రోజుల్లోనే.. ఆ ప్రాంతం మళ్లీ ప్రకృతి ప్రకోపానికి గురైంది. ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీన వచ్చిన వర్షం, ఈదురుగాలులతో.. మేడారం అడవుల్లో సుమారు 85 వేల చెట్లు కూలాయి. దాంట్లో భారీ వృక్షాలు ఉన్నాయి. సుమారు 50 నుంచి వంద ఏండ్ల నాటి మహావృక్షాలు కూడా ఆ నాటి ప్రకృతి ప్రకోపానికి నేలరాలాయి. అయితే ఇవాళ ఆ ప్రాంతమే కేంద్రంగా భూకంపం సంభవించింది. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా 5.3 తీవ్రతతో భూమి కంపించింది. భూమిలో సుమారు 40 కిలోమీటర్ల లోతులో భూకంప తీవ్రత నమోదు అయ్యింది. తాడ్వాయి అడవుల్లో ఆగస్టు 31న జరిగిన ప్రకృతి బీభత్సం కారణంగా రూ.152.64 కోట్ల నష్టం వాటిల్లిందని అటవీ అధికారులు ఇటీవల అంచనా వేశారు. ఆ నాటి భారీ వర్షానికి బలమైన గాలులు తోడు కావడంతో తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లోని అడవులకు తీవ్ర నష్టం కలిగింది. 332.02 హెక్టార్లలో 85,125 చెట్లు కూలిపోవడమో, విరిగిపోవడమో జరిగిందని అధికారులు డ్రోన్ ఫొటోలు, వీడియోల ద్వారా అంచనా వేశారు. ములుగు జిల్లాలో జరిగిన ప్రకృతి విపత్తుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెప్టెంబర్ 11వ తేదీన తన ట్విట్టర్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. సుమారు లక్షకుపైగా చెట్లు మేడారం అడవుల్లో కూలాయని, వాతావరణ మార్పులు, పర్యావరణ సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఆ ట్వీట్‌లో ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులను అడ్డుకోవాలంటే కలిసికట్టుగా పర్యావరణ సంరక్షణ చేపట్టాలని ఆయన ఆ ట్వీట్‌లో కోరారు. గోదావరి నది సమీపంలో ఉన్న ఈ అటవీ ప్రాంతంపై ప్రకృతి ప్రభావం ఎలా ఉందో శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతానికి సమీపంలోనే బొగ్గు గనులు కూడా ఉన్నాయి. దీంతో భూగర్భ నిపుణులు ఈ ప్రాంత సెసిమిక్ యాక్టివిటీపై లోతుగా అధ్యయనం చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## కాంగోలో అంతుచిక్కని వ్యాధితో 143మంది మృతి!



**కాంగో:** ప్రజా స్వేచ్ఛ

కాంగోలో అంతుచిక్కని వ్యాధితో 143మంది మృతి చెందినట్టు ఆంగ్ల మీడియా కథనాలు వెలువడుతున్నాయి. నైరుతి కాంగోలో రెండు వారాల్లో డజన్ల కొద్దీ ప్రజల మృతికి కారణమైన ఫ్లూ లాంటి వ్యాధిని పరిశీలిస్తున్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. క్వాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో నవంబర్ 10-నవంబర్ 25 మధ్య ఈ మరణాలు నమోదయ్యాయి. జ్వరం, తలనొప్పి, దగ్గు మరియు రక్తహీనత వంటి లక్షణాలు ఉన్నాయని ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా వారాంతంలో విలేకరులతో అన్నారు. 67-143 మంది మధ్య మరణించారని డిప్యూటీ ప్రావిన్షియల్ గవర్నర్, రెమీ సాకి అసోసియేటెడ్ ప్రెస్ కు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎపిడెమియోలాజికల్ నిపుణుల బృందం నమూనాలను తీసుకొని సమస్యను గుర్తించాలని భావిస్తున్నారని ఆయన తెలిపారు. ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కోవటానికి వైద్య సామాగ్రిని పంపాలని ఆయన జాతీయ,అంతర్జాతీయ భాగస్వాములకు పిలుపునిచ్చారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, కాంగో ఇప్పటికే ఎం-పాక్స్ మహమ్మారితో బాధపడుతోంది. సెంట్రల్ ఆఫ్రికన్ దేశంలో 47,000 కంటే ఎక్కువ అనుమానిత కేసులు, 1,000 మందికి పైగా అనుమానాస్పద మరణాలు సంభవించాయి.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



**తిరుమల,** ప్రజా స్వేచ్ఛ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఒక కంపార్టుమెంట్‌లో మాత్రమే వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 60,301 మంది భక్తులు దర్శించుకోగా 20,222 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.32 ఆదాయం వచ్చిందన్నారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఏడో రోజు బుధవారం అమ్మవారు గోవర్ధనగిరిధారియైన శ్రీ కృష్ణుని అలంకారంలో సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు.

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

(మొదటి తరువాయి)

యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై ఎన్నో దుష్ప్రచారాలు సాగిస్తున్నారని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని? అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు

(మొదటి తరువాయి)

పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. సిద్ధిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ పంజాగుట్టలోని నాగార్జున సర్కిల్‌లో కార్యాలయం తీసుకొన్నారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 1వ తేదీన పోలీసులు 120(బి), 386, 409,506 సెక్షన్ల కింద, అలాగే రెడ్?విత్?? 34, ఐటీ యాక్ట్? కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్?రావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా రాజకీయంగా కీలకంగా వ్యవహరించడంతోపాటు 2014 నుంచి 2023 వరకు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారని పిటిషనర్ తరఫు న్యాయవాది పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ కక్షల కారణంగానే హరీశ్?రావుపై ఫిర్యాదు చేశారని, పోలీసులు కూడా తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా, అరెస్ట్ చేయకుండా స్టే విధించాలని మధ్యంతర అప్లికేషన్‌లో కోరారు. 2021 మార్చిలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్‌లో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్?ను ఏర్పాటు చేశానని హరీశ్?రావుపై ఫిర్యాదు చేసిన గదగోని చక్రధర్?గౌడ్ చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపునకు మళ్లించే దిశగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఏర్పాటు చేశానని తెలిపారు. గతేడాది కూడా రైతు కుటుంబాలకు చెందిన 150 మంది వితంతులకు రూ.లక్ష చొప్పున నగదును పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ఏ ఇతర నేతలను ఆహ్వానించలేదని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో తనకు మంచి పేరు వస్తుందనే స్థానిక ఎమ్మెల్యే అప్పటి మంత్రి అయిన హరీశ్?రావు తనపై కక్ష పెంచుకున్నారని గదగోని చక్రధర్?గౌడ్ వెల్లడించారు. అప్పటి నుంచి హరీశ్?రావు, అయన అనుచరుల నుంచి బెదిరింపులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఆపకపోతే చంపేస్తామని బెదిరించారని వివరించారు. ఎన్నికల సమయంలో తనతోపాటు తన కుటుంబసభ్యులు, మిత్రుల కదలికలపై కూడా నిఘా ఉంచారని, తమ ఫోన్లను సైతం ట్యాపింగ్? చేశారని ఫిర్యాదులో వివరించారు.

# మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్

(మొదటి తరువాయి)

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ పేరును ఖరారు చేశారు. అనంతరం ముంబయిలోని విధాన్ భవన్‌లో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో ఫడణవీస్‌ను బీజేపీ ఎమ్మెల్యేలు తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో ఏక్?నాథ్ శిందే, దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్? భేటీ కానున్నారు. గర్నర్?ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. గురువారం ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా ఎన్?డీఏ కీలక నేతలు దీనికి హాజరుకానున్నారు. సీఎంగా ఫడణవీస్‌తో పాటు శివసేన నేత ఏక్‌నాథ్ శిందే , ఎన్?సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. రానున్న రోజుల్లో మనకు కొన్ని అనుకూల అంశాలతో పాటు ప్రతికూల అంశాలు కూడా ఉంటాయని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. అయితే రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన తర్వాత ఫడ్నవీస్? ఈ మేరకు పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 288 సీట్లకు గాను బీజేపీ 132 స్థానాల్లో విజయం సాధించింది. ఆ రాష్ట్రంలో బీజేపీ అత్యుత్తమ ప్రదర్శన ఇదే. మహాయుతి కూటమి మొత్తంగా 230 స్థానాలు సొంతం చేసుకుంది. అయితే, ఆ తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై కూటమిలో కొన్నిరోజుల పాటు ప్రతిష్టంభన నెలకొంది. సీఎం ఎంపిక, శాఖల కేటాయింపులపై బీజేపీ, శివసేన, ఎన్సీపీ మధ్య అనేక చర్చలు జరిగాయి. ఎట్టకేలకు ఆ చర్చలు కొలిక్కి వచ్చాయి. మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ ప్రమాణస్వీకారం చేయనుండటం ఇది మూడోసారి. అంతకుముందు ఫడణవీస్ 2014 నుంచి 2019 వరకు సీఎంగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ- నాటి రాజకీయ పరిస్థితుల కారణంగా 5 రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. సీఎం పదవి, శాఖల కేటాయింపుపై మహాయుతి కూటమి మధ్య గత కొంతకాలంగా ప్రతిష్టంభన నెలకొంది. ఉప ముఖ్యమంత్రి పదవి తనకు వద్దని, హోంశాఖను కేటాయించాలని శిందే పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర పరిస్థితులను పర్యవేక్షించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీని పరిశీలకులుగా బీజేపీ అధిష్ఠానం నియమించింది. అయితే ఎన్డీఏ నేత రామ్‌దాస్ అథవాలే తాజాగా ఏక్‌నాథ్ శిందేతో చర్చలు జరిపినట్లు సమాచారం.

# తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

(మొదటి తరువాయి)

కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత అధికంగా కనిపించింది. కూర్చున్న చోట చాలా మంది వణికిపోయారు. తెలంగాణలోని ఆదిలాబాద్ నుంచి ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల వరకు భూకంప ప్రభావం కనిపించింది. 4 డిసెంబర్ 2024 బుధవారం ఉదయం 7 గంటల 27నిమిషాలకు రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. వరంగల్ కు ఈశాన్యంగా 85కిలోమీటర్లు, హైదరాబాద్‌కు ఈశాన్యంగా 218, విజయవాడకు ఉత్తరంగా 212 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. భూమికి 40కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు గుర్తించారు. తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం అని చెప్పుకోవచ్చు. హైదరాబాద్ కు 300కిలోమీటర్ల దూరంలోని మహరాష్ట్ర లాతూరులో సమీపంలో ఆసాలో 6.2 మాగ్నిట్యూడ్‌తో 1993 లో భారీ భూకంపం వచ్చింది. అప్పట్లో 8 వేల మందికిపైగా చనిపోయారు. గడచిన 30ఏళ్లలో హైదరాబాద్ సమీపంలో ఇదే అతిపెద్ద భూకంపం. 1993 సెప్టెంబర్ 30న తెల్లవారు జామున 3గంటల 55 నిమిషాలకు వచ్చిన భూకంపం చుట్టుపక్కల ప్రాంతాలను వణికించింది. ఇది గత 124 సంవత్సరాలలో హైదరాబాద్ సమీపంలో సంభవించిన అత్యంత బలమైన భూకంపం . గడచిన 31ఏళ్లలో వచ్చిన హైదరాబాద్ సమీపంలో వచ్చిన వాటిలో లాతూర్ భూకంపం అతిపెద్దది. ఇప్పటి వరకు వచ్చిన భూకంపాల తీవ్రత 5.0 లోపే ఉండేది. హైదరాబాద్ నుంచి 300కిలోమీటర్ల పరిధి తీసుకుంటే గడచిన 10ఏళ్లలో 12 భూకంపాలు 4 అంతకంటే ఎక్కువ తీవ్రత ఉన్నవి నమోదయ్యాయి.

## ప్రతి ఆడబిడ్డకు రూ.2,500 ఇవ్వాల్సిందే

తల్లి రూపురేఖలు మార్చడం కాదు..మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినట్టు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్, నిజామాబాద్, నల్లగొండ జిల్లాల తెలంగాణ జాగృతి నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత ఒక్క ప్రాజెక్టులో కూడా చెంచెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే నాగార్జునసాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపి మన నీళ్లను మనకు తీసుకురావాలని సవాల్ విసిరారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లను తరలించుకుంటూ పోతుంటే సీఎం తనకేం పట్టనట్టు ఉంటున్నారని విమర్శించారు.

## పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

(మొదటి తరువాయి)

వేస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది. గురువారం సాయంత్రం 4.12 నిమిషాలకు ప్రయోగం ఉంటుందని ఇస్రో చెప్పింది. కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది. నిజానికి ఇవాళ సాయంత్రం 4.06 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ సాంకేతిక లోపంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

## సంభాల్ టూర్ లో ఉత్కంఠ

(మొదటి తరువాయి)

ఈ అల్లర్లలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం సంభల్‌కు బయల్దేరారు. అయితే, వారిని ఘాజీపూర్ సరిహద్దు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను వారి వాహనాలకు అడ్డుపెట్టారు. సంభల్ వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ కారు దిగి పోలీసులతో మాట్లాడినప్పటికీ వారు ఎలాంటి అనుమతీ ఇవ్వలేదు. చేసేదేమీ లేక రాహుల్, ప్రియాంక సరిహద్దు వద్దే వెనక్కి తిరిగారు. ఢిల్లీకి బయల్దేరారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. మేము సంభల్‌కు వెళ్లాలనుకున్నాం.. కానీ పోలీసులు అడ్డుకున్నారని చెప్పారు. ‘సంభల్ వెళ్లేందుకు పోలీసులు మమ్మల్ని అనుమతించడం లేదు. అక్కడికి వెళ్ళడం నా హక్కు. కానీ వారు నన్ను అడ్డుకుంటున్నారు. సంభల్ వెళ్లి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకోవాలనుకుంటున్నాం. అక్కడ ఏం జరుగుతోందో చూడాలనుకుంటున్నాం. కానీ మమ్మల్ని అక్కడికి వెళ్లకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు’ అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంభల్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై ప్రియాంక గాంధీ స్పందించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత అని, ఆయనకు రాజ్యాంగపరమైన హక్కులు ఉన్నాయన్నారు. ఆయన్ని అడ్డుకోవడం సరికాదన్నారు.

## జాబ్ క్యాలెండర్ జాడ లేదు.

(మొదటి తరువాయి)

ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి యువతను నిలువునా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లుగా కాంగ్రెస్ పబ్లిసిటీ చేసుకుంటుందని కేటీఆర్ మండిపడ్డారు. 55, 143 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు కాంగ్రెస్ బడాయి మాటలు చెబుతుందని విమర్శించారు. ఏడాదిలో కాంగ్రెస్ భర్తీ చేసింది కేవలం 12,527 ఉద్యోగాలు మాత్రమే అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగ నియమాక పత్రాలు ఇస్తూ గొప్పలు చెబుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు మరిచి.. నిరుద్యోగ యువతను మోసం చేయాలని చూస్తే కాంగ్రెస్ కు అధోగతే అని హెచ్చరించారు. కాంగ్రెస్ యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని గుర్తు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జాబ్ క్యాలెండర్ జాడ లేదు.. 2 లక్షల ఉద్యోగాల ఊసు లేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చింది 12,527 మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ ఇంకా 1,87,473 ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకు బాకీ ఉందని వివరించారు. ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు, అధికారం వచ్చాక కూడా అబద్దాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. నిజం నిప్పులాంటిదని.. కాంగ్రెస్ మోసాలకు తెలంగాణ జవాబు చెబుతుందని స్పష్టం చేశారు. జాగో తెలంగాణ యువత అని పిలుపునిచ్చారు.

## హైడ్రా మరో కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)

బుద్ధభవన్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోనున్నారు. చెరువులు, పార్కులు, నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు ఇవ్వొచ్చని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. నగరంలో చెరువుల సంరక్షణ కోసం కొంత మందికి ఇబ్బంది అయినా, కఠిన నిర్ణయాలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం (నవంబర్ 03) పేర్కొన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన జియో స్మార్ట్ ఇండియా రెండో సదస్సులో మాట్లాడిన ఆయన, జియో సైన్స్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైందని తెలిపారు. పారిశ్రామిక రంగాలతో పాటు ప్రభుత్వాలకు స్పెషియల్ టెక్నాలజీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా చెరువులను గుర్తించి హైడ్రా వాటిని కాపాడుతుందని, దాని ద్వారానే ఆక్రమణలను గుర్తించి తొలగిస్తున్నట్లు తెలిపారు. నాళాలు ఆక్రమణకు గురై వాటి మధ్య ఇంటర్ కనెక్టివిటీ పోయి వ్యర్థ జలాలు చెరువులో కలుస్తున్నాయని వివరించారు.

## ఢిల్లీలో మెరుగుపడుతున్న గాలిలో నాణ్యత

(మొదటి తరువాయి)

దీన్ని మోడరేట్ కేటగిరీ కింద సూచిస్తారు. కాగా, 20 రోజుల క్రితం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్‌ను తాకి ప్రమాదకర స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఈ వారం మరింత తగ్గుముఖం పట్టింది. ఆదివారం 285, సోమవారం 273గా నమోదైన ఏక్యూఐ లెవల్స్.. మంగళవారం 268 వద్ద నిలిచిన విషయం తెలిసిందే. ఇవాళ ఇంకాస్త మెరుగుపడటంతో రాజధాని వాసులు ఊపిరి పీల్చుకుంటున్నారు. మరోవైపు ఢిల్లీలో ఇవాళ కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సీజన్ సగటు కంటే 2.5 డిగ్రీలు ఎక్కువగా నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ ఉదయం 8:30 గంటల సమయంలో ఢిల్లీలో తేమ స్థాయి 68 శాతంగా ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు దాదాపు 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

## సంపాదకీయం

# కాంగ్రెస్‌కు జనబలం ఎప్పుడు లభించేను?

ఎన్ని గట్టి ప్రయత్నాలు చేసినా, ఎంత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లినా భారతీయ జనతా పార్టీ విస్తృతి, ఉధృతిని ఎందుకు అడ్డుకోలేకపోతున్నాం? గెలిచిన రాష్ట్రాల్లోనే బీజేపీ మరీ మరీ ఎందుకు గెలుస్తోంది? గతంలో కంటే ఎక్కువ ఓట్లు ఎలా సాధిస్తోంది? అసలు ఎక్కడ పొరపాటు జరుగుతోంది? సమీప భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకోగలదా? అన్న ప్రశ్నలు గత వారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరి మనసుల్లో మెదిలాయి. ఎవరి ముఖాల్లోనూ చిరునవ్వు ఏ కోశానా కనపడలేదు. వారు సాధారణ నేతలు కాదు. ఎన్నో యుద్ధాల్లో ఆరితేరినవారు. ఎంతో అనుభవం ఉన్నవారు. అయినా ఎంతగా తలలు బాదుకున్నా తమ వరుస ఓటములకు కారణాలేమిటో వారు నిర్దిష్టంగా చెప్పలేకపోయారు. నాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చలో ఎంతసేపూ బీజేపీ మతపరమైన ఎజెండాను, మోదీ ఉపన్యాసాలను, ఈవీఎంలను నిందించినవారే ఎక్కువగా ఉన్నారు. కేవలం ఈవీఎంల వల్లే మనం ఓడిపోయామా? వేరే కారణాలు లేవా? అన్న ప్రశ్నలపై వర్కింగ్ కమిటీ సమావేశంలో పెద్దగా చర్చించినట్లు లేదు. చివరకు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై మరో కమిటీని వేయాలని నిర్ణయించి చేతులు దులుపుకున్నారు. గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హరియాణా ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అంతర్గత కమిటీలను నియమించింది. ఆ కమిటీలు ఏమి చెప్పాయో, వాటి ఆధారంగా ఏ నిర్ణయాలు తీసుకున్నారో ఎవరికీ తెలియదు. అయినా కమిటీల వల్ల ఏమి జరుగుతుంది? తెలుగుదేశం అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో బీజేపీ విజయ రహస్యం గురించి వెల్లడించారు : 'ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పుడూ ఎన్నికలకు తయారీగా ఉంటారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కూడా ఆయన ఇప్పటికే సన్నాహాలు మొదలు పెట్టారు' అని చంద్రబాబు నవ్వుతూ అన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఘన విజయం సాధించిన రోజే నరేంద్రమోదీ బీజేపీ పార్టీ కార్యాలయానికి వచ్చి వేలాది కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. మోదీ, మోదీ అన్న నినాదాలు మిన్నంటుతుండగా 'హమ్ ఏక్ హై తో సేఫ్ హై' (మనం ఒకటిగా ఉంటే సురక్షితంగా ఉంటాం) అని మోదీ మరోసారి ప్రకటించారు. మహారాష్ట్ర ప్రయోగాన్ని దేశమంతటా అమలు చేసేందుకు బీజేపీ ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. 'మనం కనీసం ఒక ఏడాది ముందైనా ఎన్నికలకు సంసిద్ధం కావాలని అర్థం అవుతోంది' అని ఖర్గే వర్కింగ్ కమిటీ సమావేశంలో అన్నారు. మోదీ ఒక ఎన్నికల ఫలితాలు రాకముందే మరో ఎన్నికలకు సిద్ధమయి ఉంటారని కాంగ్రెస్ నేతలు ఇంకా గ్రహించలేదన్న విషయం స్పష్టమవుతోంది భారతీయ జనతా పార్టీ ఎజెండా, ప్రణాళికకు సంబంధించి ఎవరికీ పెద్ద అనుమానాల్లేవు. మతపరమైన భావోద్వేగాలు, దేశ భక్తిని రంగరిస్తూనే క్రింది స్థాయి నుంచి పార్టీని నిర్మించి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సమాయత్తమవుతూనే ఉంటుంది. ప్రత్యర్థి పార్టీలను బలహీనపరిచేందుకు వ్యూహాలను నిరంతరం అమలు చేస్తూనే ఉంటుంది. పార్టీకి చెందిన వివిధ అనుబంధ సంస్థలు, సంఘ్ పరివార్ సంస్థలు ఎప్పుడూ సమావేశాలను, సదస్సులను నిర్వహిస్తూ ప్రజలను తమకు అనుకూలంగా తిప్పుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాయి. అధికారంలో లేని రాష్ట్రాల్లో కూడా బీజేపీ, సంఘ్ పరివార్ సంస్థలు విస్తృతంగా పనిచేస్తుంటాయి. పోలింగ్ బూత్ స్థాయి నుంచి సూక్ష్మ వ్యూహాలు సిద్ధం చేస్తాయి. వీటన్నిటికి తోడు దేశంలో కనీవినీ ఎరుగని స్థాయిలో అభివృద్ధి జరుగుతోందని, ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రరాజ్యంగా మారడం ఖాయమని వివిధ స్థాయిల్లో ఢంకా బజాయిస్తూనే ఉంటారు. వికసిత్ భారత్, స్వచ్ఛ భారత్ వంటి నినాదాలు మారుమ్రోగుతూనే ఉంటాయి. సరే, ఆ పార్టీకి నిధుల కొరత ఏ మాత్రం ఉండదు కదా. గలిచిన రాష్ట్రాల్లో మళ్లీ గెలిచేందుకు, ప్రతిపక్షంగా మారిన రాష్ట్రంలో మళ్లీ అధికారం చేజిక్కించుకునేందుకు బీజేపీ కసిగా పనిచేస్తుంది. ఓడినా, గెలిచినా తమ ఓటు శాతం తగ్గకుండా చూసుకుంటుంది. అదే కాంగ్రెస్ వరుసగా ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి కాని వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన సందర్భాలు ఇటీవలి కాలంలో లేవు. 2014లో కాంగ్రెస్ హరియాణలో గెలిచినప్పటికీ 2019 నుంచి ఓడిపోతూనే వస్తోంది. పంజాబ్‌లో అయిదేళ్లు పాలించి ఆప్‌కు అధికారాన్ని అప్పగించింది. అదే బీజేపీ గుజరాత్, హరియాణాలో వరుసగా మూడుసార్లు గెలిస్తే, అస్సాం, త్రిపుర, గోవా, మణిపూర్, యూపీ, ఉత్తరాఖండ్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కింలలో వరుసగా రెండుసార్లు గెలిచింది. అంటే కనీసం డజన్ రాష్ట్రాల్లో బీజేపీ మిత్రపక్షాలు ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమిస్తున్నాయన్నమాట. కాంగ్రెస్‌తో పోలిస్తే తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జేఎంఎం వంటి ప్రాంతీయ పార్టీలు వరుస విజయాలు సాధించాయి. తెలుగుదేశం ఒకసారి ఓడినా మరోసారి వీరోచితంగా పోరాడి అధికారంలోకి రాగలిగింది. కాంగ్రెస్‌లో ఆ కసి ఎందుకు కనపడడం లేదు? అసలు దేశ అభివృద్ధి నమూనా విషయంలో కాంగ్రెస్ విధానాలకూ, బీజేపీ విధానాలకూ తేడా ఏమైనా ఉన్నదా? 'అదానీ, కులగణన, రాజ్యాంగాన్ని కాలరాయడం ప్రజా సమస్యలు కావా? వాటికి అనుకూలంగా ప్రజలు ఎందుకు స్పందించడం లేదు?' అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రశ్నించినట్లు తెలిసింది. అదానీని విమర్శించినంత మాత్రాన కాంగ్రెస్ కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తుందని ఎవరైనా అనుకుంటారా? అదానీపై మిత్రపక్షాలలో కూడా ఏకాభిప్రాయం లేదు. కులగణన గురించి ప్రస్తావించినంత మాత్రాన సామాజిక న్యాయం కోసమే కాంగ్రెస్ జన్మించిందని జనం అనుకునే అవకాశాలున్నాయా? ఏ విషయంలో కాంగ్రెస్ తాను బీజేపీ కంటే భిన్నమైన సైద్ధాంతిక సంస్థ అని నిరూపించుకోగలదు? కాంగ్రెస్ పార్టీ రకరకాల సిద్ధాంతాలు ఉన్న పంచకూళ కషాయంలా ఉంటుంది. బీజేపీ దశాబ్దాలుగా ఒకే సిద్ధాంతం ఆధారంగా పనిచేస్తే కాంగ్రెస్ ఒక నిర్దిష్ట సిద్ధాంతాన్ని దీర్ఘకాలం కొనసాగించలేకపోతోంది. మహావికాస్ అగాధీకి మహారాష్ట్రలో కేవలం ముస్లిం ఓట్లే అధికంగా వచ్చాయని, మహాయుతికి ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ఓట్లు పెరిగాయని గణాంక వివరాలు చెబుతున్నాయి. మహిళలు, యువకులు మహాయుతివైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అలా ఎందుకు జరిగింది 2024 ఎన్నికలకు రెండేళ్ల ముందు పార్టీ ముందున్న సవాళ్లను నిర్ణయించి వాటిని అధిగమించేందుకు కురువృద్ధులైన నేతలతో సోనియా ఒక సాధికార బృందాన్ని ఏర్పాటు చేశారు.

# ఇక పిల్లాడికి పెళ్లవుతుందా? మారుతున్న అమ్మాయిల ఆలోచనలు



ఎనబయ్యో దశకం వరకు మగపిల్లలకి పెళ్లి కావాలంటే కనీసం ప్రభుత్వ ఉద్యోగమో, టీచరు లేదా బ్యాంక్ జాబో ఉండాల్సిన పరిస్థితి. దాంతో పాటూ అబ్బాయిల వైపు నుంచి కట్నకానుకల డిమాండ్స్ ఎలాగూ ఉంటాయి. అదే తొంబైల తర్వాత గాలి అమెరికా వైపుకు వీయడం మొదలు పెట్టింది. అమ్మాయిల ఆలోచనల్లో ఇండియాలోనే ఉండే పెద్ద ఉద్యోగం వాడికంటే అమెరికా భర్త అయితే బాగుంటుందని కోరుకోవడం ఎక్కువయ్యింది. దాంతో ఎన్నారై మ్యాచ్‌లకు గిరాకీ పెరిగింది. కట్నాలు కూడా దానికి తగ్గట్టే ఉండేవి. క్రమంగా రోజులు మారుతూ వచ్చాయి. గల్లీకో పిల్లడు అమెరికాలో ఉండడం వల్ల, కేవలం ఎన్నారై స్టాటస్ కాకుండా, అబ్బాయికి ఆస్తిపాస్తులుం టేనే పెళ్లికి రెడీ అంటున్నారు అమ్మాయిలు. అబ్బాయిల సంఖ్య పెరిగి, అమ్మాయిల సంఖ్య తగ్గడంతో కట్నాల డిమాండ్స్ కూడా తగ్గుతూ వచ్చాయి. 'మంచి అమ్మాయి దొరికితే చాలు.. కట్నాలక్కర్లేద'నే రోజులు వచ్చాయి. దాంతో అమ్మాయిలకే డిమాండ్ పెరిగింది. కట్నాలు డిమాండ్ చేసే అబ్బాయిలు తగ్గారు. తెలియని వాళ్లకి ఇది ఆశ్చర్యంగా అనిపించవచ్చు. కానీ, అబ్బాయిల పెళ్లిళ్ల కోసం వధువుని వెతుక్కుంటూ మ్యాట్రిమోనీ సైట్లల్లో తొంగిచూసే తల్లిదండ్రు లకి కళ్లు బయర్లు కమ్ముతున్నాయి. తమ కొడుకు అమెరికాలో హెచ్ 1 బి మీద ఉంటూ ఉద్యోగం చేసుకుంటున్నాడని చెబితే చాలు అమ్మాయిలు క్యూ కడతారు అనుకునే వాళ్లకి చుక్కెదురవుతోం ది. కేవలం అమెరికా ఉద్యోగం సరిపోదంటున్నారు అమ్మాయిలు. ఫ్యామిలీ ఫైనాన్షియల్ స్టాటస్ లోనూ, చదువులోనూ, అందచందాల్లోనూ జస్ట్ యావరేజ్ అనిపించే అమ్మాయిలు అమెరికాలోనూ, ఇండియాలోనూ సొంత ఇళ్లు ఉండాలంటున్నారు. లేదా కనీసంలో కనీసం 10–15 ఎకరాల పొలమైనా ఉండాలట. ఈ తరహా అమ్మాయిల తల్లిదండ్రుల్లో చాలామందికి సొంత ఫ్లాట్ కూడా ఉండట్లేదన్నది ఇక్కడ కఠిన వాస్తవం. అబ్బాయిల తల్లిదండ్రులు నచ్చిన సంబంధం
కోసం ఒక ఏడాది కాలయాపన చేసి వెనక్కి వచ్చి చూస్తే ఈ రకం అమ్మాయిల్లో సగం మందికి పెళ్లిళ్లు కుదిరిపోతున్నాయి. అంటే వాళ్లకి కావాల్సిన వరులు దొరికేస్తున్నారని అనుకోవాలి. ఇక కొద్దో గొప్పో ఆస్తి ఉండి, అందచందాలు కూడా ఉంటే ఇక ఆ అమ్మాయిల కోరికలు అన్నీ ఇన్నీ కావు. పదుల కోట్లల్లో ఆస్తులు, విల్లాలు, అమెరికాలో టాప్ యూనివెర్సిటీ బ్యాక్ గ్రౌండ్ ఉండి టాప్ లెవెల్లో జాబ్ ఉన్న అబ్బాయిలు మాత్రమే కాకుండా, కచ్చితంగా గ్రీన్ కార్డ్ వాళ్లు కావాలని కోరుకుంటున్నారు. ఆ రేంజ్ అబ్బాయిలు కూడా ఇలాంటి వాళ్ల కోసం వెతుక్కుని వచ్చి పోటీ పడి పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. లవ్ మ్యారేజీలైతే ఓకే కానీ, పెద్దలు కుదిర్చిన పెళ్లి చేసుకోవాలంటే ఆ పెద్దలకి చుక్కలు కనిపిస్తున్నాయి. ఇక ఇప్పుడు పరిస్థితి మరీ కఠినంగా మారుతోంది. ట్రంప్ ప్రమాణస్వీకారం తర్వాత అమెరికాలో సీన్ మారుతోంది. హెచ్ 1 బి శాశ్వతంగా ఎత్తేస్తున్నాడని టాక్. అలాగే టాప్ యూనివర్సిటీల్లో సీట్ పొంది మెరిట్లో పాసైన విద్యార్థులకి మాత్రం సత్వరం గ్రీన్ కార్డ్ ఇచ్చేస్తానంటున్నాడు. అంటే వాళ్లకి తప్ప ఎ-క్లాస్ అమ్మాయిలు దొరికే పరిస్థితి ఉండదు ఇండియన్ మ్యారేజ్ మార్కెట్లో. క ఇందాక చెప్పుకున్న యావరేజ్ అమ్మాయిల పరిస్థితి కూడా మారనుంది. వాళ్ల కోరికలు తగ్గించుకోవాల్సిన పరిస్థితి రాబోతోంది. ఎన్నారై సంబంధాలే
కావాలంటే కుదరదు. ఎందుకంటే హెచ్ 1 బి లేకపోతే ఎన్నారై పెళ్లికొడుకులే తగ్గిపోతారు కాబట్టి. ఉన్నంతలో ఇండియాలోనే పెద్ద ఉద్యోగం, మంచి సంపాదన ఉన్నవాళ్లని వెతుక్కోవచ్చు. అమ్మాయిల్లో ఈ కాంప్రమైజ్ వల్ల అబ్బాయిలకి పెళ్ళిళ్లు ఈజీగా అవుతాయా అంటే చెప్పలేం. ఎందుకంటే మారిన సినారియోలో ఇండియాలో నిరుద్యోగులు పెరిగే అవకాశాలున్నాయి. కొద్దో గొప్పో ఉద్యోగాలుంటేనే పరిస్థితి కష్టంగా ఉంటే, ఇక ఉద్యోగం లేని అబ్బాయిల్ని చేసుకునేదెవరు? ఆస్తులుంటే కాస్త పర్వాలేదనుకోవాలి. అందుకే ఈ పరిస్థితిని దాటాలంటే అమెరికాని వదిలేసి మరో దేశాన్ని వెతుక్కోవాలేమో భారతీయ యువకులు. అలా అనుకుందామనుకున్నా అమెరికా
తర్వాత డిమాండ్ ఉన్న దేశం కెనెడా. అక్కడ జాబ్ మార్కెట్ అమెరికా అంత స్ట్రాంగ్ కాదు. ఆ తర్వాత యూకే. అది ఆల్రెడీ ఇబ్బందుల్లో ఉంది. అసలక్కడ చదివిన ఏ భారతీయుడైనా తిరిగి ఇంటికొస్తున్నాడే తప్ప అక్కడ జాబ్ పొందడం చాలా కష్టంగా ఉంది. ఇక మిగిలింది ఆస్ట్రేలియా. అక్కడ కూడా జాబ్ వీసాలు కఠినమయ్యాయి. మరి ఎప్పటికప్పుడు పెరిగిపోతున్న భారతీయ యువ జనాభాకి ప్రపంచంలో మంచి చోటెక్కడ అనేది ప్రశ్న. దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

# హామీలపై ఆత్మ విమర్శకిది తరుణం!



గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పని జనాకర్షక తాయిలాలను కూడా అధికారంలోకి వచ్చాక అమలు చేసింది. అదే సమయంలో అహంకారపూరితంగా నియంతృత్వ పోకడలతో పాలిస్తూ ప్రశ్నించేవాళ్ళ గొంతు నొక్కింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీలను కూడా సరిగ్గా అమలు చేయలేకపోతున్నది. ఎన్నికల హామీలను అమలు చేసి సంబరాలను జరిపితే బాగుండేది. చెప్పిన హామీలను ఏదీ సంపూర్ణంగా అమలు చేయకుండా అన్నీ చేసినట్టు బుకాయిస్తున్నారు. మహాలక్ష్మి పథకం పేరుతో రూ.2500 ఇస్తానన్న పథకానికి మహిళలు బాగా ఆకర్షితులైనారు. ఈ పథకం మహిళా ఓట్లు రాబట్టేందుకు పనిచేసింది. కానీ ఇది ఇంతవరకు అమలులోకి రాలేదు. ఇక రైతులకు ఇస్తానన్న రైతు భరోసా పథకంలో ఎకరాకు రూ.15 వేలు ఏడాది దాటినా ఇంతవరకు ఇవ్వలేదు. కౌలు రైతులకు ఇస్తామన్న రూ.12వేలు కూడా ఇవ్వలేదు. ఈ రెండు పథకాలూ అమలు చేయకపోవటం వల్ల వ్యవసాయదారులు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గత ప్రభుత్వం అప్పులు తెచ్చి అయినా సమయానుసారంగా రైతుల ఖాతాల్లోకి డబ్బును జమ చేసింది. ఇక రుణమాఫీ పథకం చాలా కుటుంబాలకు అందకపోవటం వల్ల అసంతృప్తి పెరుగుతున్నది ప్రస్తుత ప్రభుత్వం ఇదిగో అదిగో అంటూ ఏడాది వేడుకలకు ముందు అప్పులు లభిస్తే అందరికీ సర్దే పనిలో ఉన్నట్లుగా అనిపిస్తుంది. ఈ కారణాల వల్ల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అంతగా ప్రజల్లోకి వెళ్ళలేకపోతున్నారు. ఇక ముంచుకొస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం అయినా ఈ రుణమాఫీ, రైతు భరోసా నిధులను సర్దక తప్పని పరిస్థితి నెలకొంది. ఇక వృద్ధులకు, దివ్యాంగులకు, వివిధ వృత్తుల వారికి ఇచ్చే పింఛన్లు 'చేయూత' పేరుతో పెంచుతామన్నా అమలు జరగడం లేదు. 'ఇందిరమ్మ ఇళ్ళు' అంటూ ఆర్భాటంగా ప్రకటించి ఏడాది గడుస్తున్నా ఒక్క ఇంటికి పునాది రాయి పడింది లేదు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌ను రంగరించి జోడించిన ఉద్యమకారులకు ఇంటి స్థలాల పథకం గురించి ఊసే లేదు. ఇక 'యువ వికాసం' లాంటి పథకాల ఆలోచన అంతకన్నా లేదు. 'ఆరోగ్యశ్రీ' పథకాన్ని రూ.10 లక్షలకు పెంచుతామని ఆర్భాటంగా ప్రకటించినా ఉన్న బకాయిలే విడుదల కాక అసలుకే వైద్యం అందని పరిస్థితి ఉంది. ఇక చెప్పుకోదగ్గవి%-% కొన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం, కొన్ని పాత నోటిఫికేషన్‌లకు నియామక పత్రాలు ఇవ్వడం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై కూడా ఇంతవరకు దృష్టి సారించలేదు. ప్రజాపాలన పేరుతో ఆరు గ్యారంటీలకు తీసుకున్న కోటీ ఇరవై అయిదు లక్షల దరఖాస్తులు బుట్టదాఖలు అయ్యాయి. 'గృహజ్యోతి' లాంటి పథకాల లబ్ధి అనర్హత పేరుతో కొంతమందే పొందగలిగారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంలో కూడా వంద రోజుల్లో అన్ని హామీలనూ అమలు చేస్తామని పదేపదే చెప్పారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా కేవలం అధికారంలోకి రావాలన్న కోరికతో అలవికాని హామీలను ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయలేక నానా తంటాలు పడుతున్నారు. ఇచ్చిన హామీలపై ఆత్మ విమర్శ చేసుకుని ఇప్పటికైనా హేతుబద్ధంగా ఆలోచించాలి. స్వయంగా ఏఐసీసీ అధ్యక్షుడే ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రభుత్వాలు నడప లేమని చేతులెత్తేశారు. ఇది అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అంగీకరించాల్సిన విషయం. గొప్పలకు పోయి అభాసుపాలు కావడం కంటే ఉన్నదానితో ఏం చేయగలమో వాటి అమలుకు పూనుకోవటం మంచిది. భేషజాలకు పోకుండా ప్రజలకు వాస్తవాలను చెప్పి కొన్ని హామీలను ఉపసంహరించుకుంటే తప్పులేదు. పైగా అభినందనీయం కూడా. ప్రస్తుత ప్రభుత్వం రాజకీయంగా ప్రతిపక్షాలను ఎదుర్కోవటంలో చూపిస్తున్న సమర్థత పాలనలో చూపించలేకపోతున్నది. హైడ్రా, మూసీ సుందరీకరణ లాంటి వివాదాస్పదమైన నిర్ణయాలు తీసుకోవడంలో, అమలు చేయడంలో సమన్వయం కొరత స్పష్టంగా కనబడుతున్నది. ఇచ్చిన హామీలు అమలుకే నిధుల కొరత ఉంటే మూసీ ప్రక్షాళన లాంటి కార్యక్రమాలకు ఎలా నిధులు సమకూర్చుతారన్న దానిపై స్పష్టత లేదు. హామీల అమలులో విఫలం అవుతున్నప్పటికీ, ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా తనపై వ్యతిరేకత పెంచుకోకుండా రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవడంలో మాత్రం సఫలీకృతం అవుతున్నారు ఇక కాంగ్రెస్ హామీల అమలు గురించి కేటీఆర్ మాట్లాడటం వల్ల బీఆర్ఎస్‌కు సానుభూతి దక్కుతుందనుకోవటం అవివేకం. కేటీఆర్ కాంగ్రెస్‌ను విమర్శించటం ఆయనకు అతికినట్టుగా లేదు. ఆయన హావభావాలు, మాట తీరు వల్ల సానుభూతి కాదు కదా వ్యతిరేకత పెరుగుతున్నది. ఇప్పటికీ కేసీఆర్ పట్ల జనంలో అభిమానం గౌరవం ఉన్నాయి. ఇవే విమర్శలను కేసీఆర్ చేస్తే అది బీఆర్ఎస్‌కు రాజకీయ లబ్ధి చేకూర్చవచ్చు. అందుకు భిన్నంగా కేటీఆర్ ఇదే విధంగా మాట్లాడుతూపోతే మాత్రం ఆ పార్టీకి మంచి ఏమీ జరగదు. బీజేపీ కూడా ఆశించిన స్థాయిలో స్థానిక హామీల అమలు గురించి నిలదీయలేకపోతున్నది. రాష్ట్రం వచ్చినప్పటి నుండి ఇప్పటి దాకా పదేళ్ల బీఆర్ఎస్ పాలననూ, ఏడాది పాటు కాంగ్రెస్ పాలననూ చూసిన ప్రజలు పాలనాపరంగా బీజేపీని ఎంచుకోవాలంటే వారు మూస ధోరణిని విడనాడక తప్పదు.

# రైతులే మా ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



ప్రజా స్వేచ్ఛ -హైదరాబాద్

మాయగాళ్ల మాటలు నమ్మవద్దన్న సీఎం లగచర్ల భూ సేకరణపై సీఎం రేవం త్ రెడ్డి, కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ లో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని, సహకరిం చాలని భూ నిర్వాసితులకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ లో నిర్వహించిన రైతు పండుగ సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలు స్థాపించి అభివృద్ధి చేయాలన్నదే తన తపన అని అన్నారు. మాయగాళ్ల మాటలు నమ్మి కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. పాలమూరు లో భూమిని కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తే చరిత్ర తనను క్షమించదని రేవంత్ అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టే వాళ్లా? అంటూ చెప్పుకొచ్చారు. విపక్షాల ఉచ్చులో పడొద్ద న్నారు. కుటుంబాలను నాశనం చేసుకోవద్దన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాపై పగబట్టి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నా రన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు 'లగచర్ల'లో చిచ్చుపెట్టి అధికారులు, కలెక్టర్‌పై దాడులు చేయించారని... వాళ్ల మాయమాటలు నమ్మి అమాయక లంబాడాలు జైలుకు పోయారని పేర్కొన్నారు. ఈరోజు కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని రేవంత్ రెడ్డి విమర్శించారు. రైతు కష్టం తనకు తెలియ దా? అంటూ పేర్కొన్నారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని తాను అనుకున్నానన్నారు. కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారన్నారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చింద న్నారు. కుట్రలు, కుతం త్రాలు సాగనివ్వనని.. కొడంగల్‌లో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తామ న్నారు. 25 వేల ఉద్యో గాలు తీసుకొస్తామన్నారు. నల్లమలలో పుట్టి పెరిగా.. మీ లాంటి గుంట నక్కలకు భయపడనన్నారు. పాలమూరు వాళ్లకు పని చేయడమే తెలుసు.. గొప్పలు చెప్పుకోరన్నారు. రైతులే మా బ్రాండ్ అంబాసిడర్లు అంటూ సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు.. పదేళ్లు అధికా రంలో ఉండి, పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసమే లక్ష కోట్లు ఖర్చు చేస్తే,ఆ ప్రాజెక్టు కుప్పకూలి పోయిందని విమర్శించారు. ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోయినా రికార్డు స్థాయిలో పంట దిగుబడి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి, హర్షం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ ప్రాజెక్టు లకు నిధులు ఇచ్చేందుకు కేసీఆర్‌కు మనసొప్పలేదని మండిపడ్డారు. ఎవరెవరో

# ఆ విషయంలో మాజీ సీఎం చతురత నెక్స్ట్ లెవెల్

హైదరాబాద్: ప్రజా స్వేచ్ఛ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రోశయ్యకు నగరంలో విగ్రహం లేకపోవడం లోటుగా కనిపిస్తోందని, ఆయన నాలుగో వర్ధంతి నాటికి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. శాసనసభ, శాసనమండలిలో పోటీపడి మాట్లాడే స్ఫూర్తిని ఆయన అందించారని రేవంత్ కొనియాడారు. ఇవాళ (బుధవారం) హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో రోశయ్య మూడో వర్ధంతి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**అందుకే మిగులు బడ్జెట్..**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "మాజీ ముఖ్యమంత్రి రోశయ్య ఆర్థిక క్రమశిక్షణ వల్లే తెలంగాణ రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడింది. రోశయ్య 16 సార్లు ఆర్థికమంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మరింత అవగాహన పెంచుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని 2007లోనే ఆయన నాకు సూచించారు. ప్రతిపక్షంలో ఉంటే ప్రశ్నించాలని, పాలకపక్షంలో ఉంటే పరిష్కరించాలని చెప్పారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తేనే పాలక పక్షాలు పరిష్కరించే అవకాశం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఉంటుంది. కానీ చట్టసభల్లో నేడు ఆ స్ఫూర్తి కొరవడింది. ప్రశ్నించే వారిని మాట్లాడనివ్వద్దనే పరిస్థితులు ఏర్పడ్డాయి.

**అలాంటి సహచరుడు లేరు..**

తమిళనాడు గవర్నర్‌గా కూడా రోశయ్య రాణించారు. సమస్యలు పరిష్కరించడంలో ఆయన చతురత ప్రదర్శించడం వల్లే గత ముఖ్యమంత్రులు సమర్థవంతంగా పని చేయగలిగారు. తెలంగాణ శాసనసభలో నేడు వ్యూహాత్మకంగా సమస్యలు పరిష్కరించగలిగే ఆయన లాంటి సహచరుడు లేకపోవడం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. అలాంటి సహచరుడు ఉంటే ఎవరైనా ముఖ్యమంత్రి హోదాలో అద్భుతంగా రాణించొచ్చని నేను నమ్ముతున్నా. చట్టసభలకు సీఎంలు చదువుకుని రాకపోయినా రోశయ్య మాత్రం గతం గురించి అవగాహనతో, భవిష్యత్తు ప్రణాళికలతోనో సభలో కూర్చునేవారు.

**రోశయ్య ఇంటికే పదవులు..**

రోశయ్య ఆనాడు ప్రభుత్వాలను కంచవేసి కాపాడేవాడు. అందుకే ముఖ్యమంత్రులుగా ఎవరున్నా నెంబర్-2గా మాత్రం ఎప్పుడూ రోశయ్యనే ఉండేవారు. నంబర్ వన్ స్థానంలో ఉన్న వారిని జరిపి అందులో కూర్చోవాలని ఆయన ఏనాడు తాపత్రయపడలేదు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతే సమయం వచ్చినప్పుడు ఆయన్ను సీఎం చేసింది. రోశయ్యకు ఉన్న నిబద్ధతే అన్ని పదవులు, హోదాలనూ ఆయన ఇంటికి తెచ్చిపెట్టింది. రాజకీయాలలో ఆర్యవైశ్యులకు తగిన స్థానం ఇస్తాం. రోశయ్యను నికార్సైన హైదరాబాద్ వాసిగా నేను విశ్వసిస్తున్నా. నగరంలో ఆయనకు విగ్రహం లేకపోవడం లోటుగా కనిపిస్తోంది.రోశయ్య నాలుగో వర్ధంతి లోపు హైదరాబాద్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం" అని చెప్పారు..

# హైదరాబాద్‌లో భూకంపం..

## -కారణం చెప్పిన సైంటిస్ట్

హైదరాబాద్, డిసెంబర్ 4 ప్రజా స్వేచ్ఛ

తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈరోజు (బుధవారం) ఉదయం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కొన్ని క్షణాల పాటు భూమి కంపించడంతో జనం ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలియని అయోమయస్థితిలో హైదరాబాద్‌వాసులు ఉండిపోయారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతంలో భూప్రకంపనల వార్త ఈరోజు హైలెట్‌గా నిలిచింది. అయితే హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భూకంపం ఎందుకు వచ్చిందనే విషయాన్ని ఎన్‌జీఆర్ఐ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్. శేఖర్ క్లారిటీ ఇచ్చారు.


సైంటిస్ట్ శేఖర్ మాట్లాడుతూ.. గోదావరి పరివాహక ప్రాంతంలో భూ ప్రకంపనలు వచ్చాయన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ములుగు ప్రాంతంలో ఈ భూకంపం కేంద్రంగా గుర్తించినట్లు తెలిపారు. ఈరోజు ఉదయం 7:27 గంటలకు ఈ భూకంపం వచ్చిందని.. దీని ప్రభావం ఎక్కువగా ములుగు భద్రాచలం, కొత్తగూడెం జిల్లాలలో చూపించిందన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో సహజంగా రిక్టర్ స్కేలు పై 5.3 పాయింట్స్‌గా నమోదు అయ్యిందన్నారు. సహజంగా నది పరివాహక ప్రాంతాల్లో వచ్చినప్పుడు సుమారు 300 కిలోమీటర్ల దూరంలో దీని ప్రభావం ఉంటుందని.. అందువల్లనే హైదరాబాదులో పలుచోట్ల భూమి కనిపించిందని వెల్లండించారు. ఇది గోదావరి ములుగు ప్రాంతంలో మొదలై స్వల్పంగా కృష్ణ నదిలో భూకంపం వచ్చిందన్నారు. అలాగే మళ్లీ భూ ప్రకంపనలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే ప్రస్తుతంలో పోలిస్తే తక్కువ తీవ్రతతో ఈ ప్రకంపనలు ఉంటాయన్నారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 రిక్టర్ స్కేలుపై భూకంపం వచ్చిందన్నారు. రిక్టర్ స్కేలుపై 6లోపు ప్రమాదాలు జరగవని, మన దగ్గర ఈ ముప్పులేదని స్పష్టం చేశారు. ప్రజలు ఎవరు భయాందోళనకు గురికావొద్దని తెలిపారు. అలాగే పగుళ్ల ఉన్నటువంటి భవనాలు, పాత భవనాలల్లో ఉండకపోవడమే మంచిదని ఎంజీఆర్ఐ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్. శేఖర్ సూచనలు చేశారు..

## బార్డర్ ఆర్‌టిఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు తనిఖీలు




గద్వాల జిల్లా బ్యూరో, డిసెంబర్04 ప్రజా స్వేచ్ఛ

జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలో ఉన్న జల్లాపురం ఆర్‌టిఏ బార్డర్ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు బుధవారం అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రవాణాశాఖపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ ఏసీబీ దాడులు జరిగినట్టు సమాచారం. మంగళవారం రాత్రి 8 నుంచి బుధవారం ఉదయం 11 గంటలకు సోదాలు నిర్వహించినట్లు సమాచారం. అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిత్యం వేలాది వాహనాల నుంచి లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. ఎంవీఐ అధికారులు రమేష్, అమృతవర్షిని, కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, హెూమ్ గార్డ్ గోవిందులను ఏసీబీ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో చెక్ పోస్టు ప్రాంతం నిర్మానుష్యంగా మారింది. ఒక్క వాహనం కూడా చెక్ పోస్ట్ దగ్గర నిలవకపోవడంతో.. ఏం జరిగిందో అన్న పరిస్థితి నెలకొంది.


## ఉపాధ్యాయుడిని సస్పెండ్ డీఈవో యాదయ్య వెల్లడి



మంచిర్యాల, డిసెంబర్ 04 ప్రజా స్వేచ్ఛ

మంచిర్యాలలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన తెలుగు ఉపాధ్యాయుడు సత్యనారాయణ ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య తెలిపారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంపై తల్లిదండ్రులు ఇచ్చిన సమాచారంతో విచారణ చేపట్టగా ఉపాధ్యాయుడు సత్యనారాయణ తమను పెడుతున్న ఇబ్బందులను బాలికలు వివరించారు. దీంతో అతడిని సస్పెండ్ చేశామని ఆయన తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, 4 డిసెంబర్ ప్రజా స్వేచ్ఛ

భారతదేశంలో పలుచోట్ల భూ ప్రకంపనలు వచ్చాయి వస్తున్నాయి.. ఆస్తి ప్రాణ నష్టాలు సైతం సంభవించాయి కానీ ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో నది పరివాహక ప్రాంతాలైన మంచిర్యాల పెద్దపెల్లి ములుగు వరంగల్ ఖమ్మం తోపాటు హైదరాబాద్ ప్రాంతం సైతం సేఫ్ జోన్ లో ఉన్నట్లుగా భావించారు కానీ ఆ వాదనను బుధవారం పటాపంచలు చేస్తూ ఈ ప్రాంతంలో సైతం భూమి కొన్ని సెకండ్ల పాటు కంపించింది. తెలుగు రాష్ట్రాల్లో బుధవారం భూప్రకంపనాలు సంభవించాయి. ముఖ్యంగా మంచిర్యాల జిల్లా, వరంగల్, ఖమ్మం కొత్తగూడెం, భద్రాచలం, హైదరాబాద్, హనుమకొండ, గోదావరిఖని, భూపాలపల్లి చర్ల తదితర ప్రాంతాల్లో పలు సెకండ్ల పాటు సెకండ్ల పాటు భూమి కనిపించింది దీంతో ప్రజలు భయంతో ఇల్లు అపార్ట్మెంట్ల నుండి బయటకు పరుగులు తీశారు. ములుగు జిల్లా కేంద్రంగా ఈ ప్రకంపనలు సంభవించాయని సమాచారం. అలాగే గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూ ప్రకంపనాలు సంభవించడం విశేషం.

## టీచర్ అదృశ్యం




ఎల్బీనగర్, డిసెంబర్04 ప్రజా స్వేచ్ఛ

ట్యూషన్ చెప్పడానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన ఓ టీచర్ అదృశ్యమైన సంఘటన హయత్ నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ పద్మావతి కాలనీకి చెందిన చలమల్ల శ్రీనివాస్(47) వృత్తి ప్రైవేటు టీచర్ నారాయణ స్కూల్లో పని చేస్తున్నాడు. కాగా గత 30 వ తేదీన తన భార్య వాళ్ళ అమ్మగారింటికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం సమయంలో ట్యూషన్ చెప్పడానికి వెళ్తున్నానని తన పిల్లలకు చెప్పి ఇంట్లో నుంచి వెళ్ళాడు. తన యొక్క ఫోన్ ఇంట్లోనే బట్టల మధ్య స్విచ్ ఆఫ్ చేసి పెట్టి వెళ్లాడు.శ్రీనివాస్ సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే హరీష్ రావు పై అక్రమ కేసు

**–భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు**

డిసెంబర్ 4, మెదక్ ప్రజా స్వేచ్ఛ



ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీష్ రావుపై రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపుతో అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు అన్నారు. బుధవారం హత్నూర మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదిరించి వందల కేసులు పెట్టిన భయపడకుండా తెలంగాణ కోసం పోరాడిన నాయకుడు హరీష్ రావు అని అలాంటి నాయకుడు రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడరని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా, మీ ఎగవేతలను ప్రశ్నిస్తూనే ఉంటామని. ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. మాకు ఉద్యమాలు, అరెస్టులు, జైళ్ళ కొత్తకాదని, ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టి హరీష్ రావు టార్గెట్ గా అక్రమ కేసులు నమోదును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు రెడీగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో నల్లోల్ల నగేష్, మన్నె దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది కాంగ్రెస్ పాలనలో నెరవేరని హామీలు



ప్రజా స్వేచ్ఛ్ డిసెంబర్ 04 ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి
భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సౌత్ ఈస్ట్ బేకరీ వద్ద నుంచి వనస్థలిపురం రైతు బజార్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి రెడ్డి,బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన వైఫల్యాలు నెరవేరని హామీలు,మరచిపోయిన వాగ్దానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్ రెడ్డి,వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్,డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మోడల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



న్యూస్,చెన్నారావుపేట,04డిసెంబర్ ప్రజా స్వేచ్ఛ
మోడల్ పాఠశాలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాలను పాఠశాల ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు.అలాగే పరిసరాలను పరిశీలించి తగు జాగ్రత్తలు పాటించాలని,సూచించారు.విద్యార్థులకు అందించే ఫుడ్ పట్ల జాగ్రత్త వహించాలని పాఠశాల ప్రిన్సిపాల్ కి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ క్లస్టర్ ఇంచార్జి కేతేడి వీరారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,రజాకర్,తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ లో డ్రైనేజ్ సమస్య ను పరిష్కరించిన మహాలక్ష్మి రామన్ గౌడ్

ప్రజా స్వేచ్ఛ హిమాయత్ నగర్, డిసెంబర్ 4:
హిమాయత్ నగర్ డివిజన్ లో ఉన్న స్ట్రీట్ నెంబర్ 17, లో చాలా కాలంగా కచమురి మరియు డేనేట్ సేవేరేజ్ లైన్ కలిసి పోవడంతో డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ ఓర్ఫ్లో ఎప్పుడు కావడంతో స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు, దీంతో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది, వెంటనే కార్పొరేటర్ జలమండి అధికార అధికారులకు మరియు మున్సిపల్ అధికారులకు ఈ సమస్యను తొందరగా పరిష్కరించమని విజ్ఞప్తి చేశారు

# కేసిఆర్...చర్చకు సిద్ధమా...

ప్రజా స్వేచ్ఛ
ప్రజాపాలన ఉంది కాబట్టే విజ్ఞప్తులు వస్తున్నాయని,ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి లో చెప్పారు.కడుపుమంటతో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాటు ప్రజలను మోసం చేసి.. ఇప్పుడు బజారెక్కి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.శత్రువుల విష ప్రచారాన్ని తిప్పి కొడతామన్నారు.బోనస్‌తో వరి రైతులు అత్యధికంగా లాభపడ్డారని తెలిపారు.ఏడాది కాలంలోనే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చి రికార్డ్ సృష్టించామన్నారు. ఉద్యోగాల కల్పనపై చర్చకు సిద్ధమా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.మాజీ సీఎం కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు%జ%నిర్మాణంపైనా సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు.అసలు కాలేశ్వరం ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు.కుక్క తోక తగిలి పందిరి కూలినట్టుగా కాళేశ్వరం పరిస్థితి ఉందని సెటైర్లు వేశారు. ఊళ్లమీద పడి మాట్లాడటం కాదని,ప్రాజెక్టులపై లెక్కలు తీయడానికి కేసీఆర్



సిద్ధమా అని రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేశారు.కేసీఆర్ హయాంలో ఓడిపోయిన వాళ్లకు పదవులు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు.ఎంపీగా ఓడిపోయిన వినోద్‌కు కేబినెట్ పదవి ఇచ్చారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు.నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణను సాధించారని,మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం కాదని తెలిపారు.ఒక కుటుంబాన్ని అందలం ఎక్కించడానికా..! తెలంగాణ ను తెచ్చుకుందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.గత పదేళ్లలో రాష్ట్రానికి చేసింది శూన్యమని,మంచి పాలన అందిస్తున్న తమపై కొత్త బిచ్చగాడి మాదిరిగా శాపనార్థాలు పెడుతున్నారని



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

రేవంత్ రెడ్డి మండిపడ్డారు.పెళ్లి అయిన వెంటనే పిల్లలు పుడతారా అని ప్రశ్నించారు. ప్రతిదానికీ కొంత సమయం పడుతుందని తెలిపారు.పదేళ్లు అధికారం అనుభవించి ఇప్పుడు పది నెలల కూడా ఓపిక పట్టలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.ప్రజలు ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చామని, దిగిపో,దిగిపోఅనడమేంటని ప్రశ్నించారు.ఐదేళ్ల ప్రోగ్రెస్ రిపోర్టుతోనే ప్రజల్లోకి వెళ్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ఘనంగా వనభోజన వేడుకలు

**–ఉద్యోగులందరు వారి భాగస్వాములతో ఆనందంగా గడుపుటకు ఏర్పాట్లు**

**–ఆటపాటలతో సంబురాలు**

ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 04 చెంగిచెర్ల ప్రతినిధి
ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో కార్తీక మాస వన భోజనాల కార్యక్రమాలు డిపో మేనేజర్ కే కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగస్తులందరూ కార్తీక మాస వనభోజనాలలో వారి భాగస్వాములతో కలిసి హాజరు అయ్యారు.ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాల మేరకు రుచికరమైన వంటకాలు తయారు చేయించి ఉద్యోగులతో కలిసి డిపో మేనేజర్ సహా పక్తి భోజనాలు చేశారు.ఈ సందర్భంగా డీఎం కే. కవిత మాట్లాడుతూ ఉద్యోగుల సమిష్టి సహకారము,సమన్వయం, అంకితభావంతో ఆర్టీసీ సంస్థ ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు.ఆర్టీసీ సంస్థను లాభాల్లోకి తీసుకురావడానికి సంస్థలో



పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కష్టపడి సమన్వయంతో పని చేయడమే కారణమన్నారు. మరింత పట్టుదలతో, సమన్వయంతో పని చేస్తేనే సంస్థ మనుగడ సాధిస్తుందని చెప్పారు.ఆర్టీసీ సిబ్బంది ఉద్యోగులతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న వారి భాగస్వాముల సహకారాన్ని గుర్తించి ఆహ్వానం మేరకు కార్తీకమాస వనభోజన వేడుకలకు భార్యాభర్తలిద్దరూ కలిసి హాజరు కావటం తో వారిని అభినందించారు.సహా పక్తి బోజనాలతో ఆయా కుటుంబాల మధ్య స్నేహపూర్వక బంధం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు.మహిళా ఉద్యోగులకు వారి భర్తలు అందించే సహకారం,పురుష ఉద్యోగులు అయితే వారి భార్యలు సమయానుకూలంగా సకాలంలో విధులకు వెళ్లే విధంగా ఉద్యోగులకు కావలసిన సౌకర్యాలు కల్పించడం వల్లనే సకాలంలో విధులకు హాజరై ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకురావడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆట పాటల మధ్య ఆనందోత్సవాలతోసంబురాలు జరుపుకున్నారు .ఉద్యోగుల కుటుంబ సభ్యులు,పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రియదర్శని పార్క్ అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 04 ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి
సరూర్ నగర్ ప్రియదర్శిని పార్క్ నందు జరుగుతున్న అభివృద్ధి పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక నాయకులచే కలిసి పార్క్ ను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పార్కుల అభివృద్ధి విషయంలో పార్కుల యొక్క స్వరూపం మార్చడం జరిగింది అని తెలిపారు.దానిలో భాగంగా గత 17 సంవత్సరాల నుంచి ఇట్టి పార్క్ కు ఎంతో మంది సందర్శకులు పార్కు కు రావడం జరుగుతుంది.దానికి తగ్గట్లుగా ప్రియదర్శిని పార్క్ నందు ప్రస్తుతం పూర్తి స్వరూపం మార్చడం జరుగుతుంది అని గుర్తు చేశారు పార్క్ నందు అనేక మార్పులు చేయడం జరుగుతుందని పర్యాటకులు పార్కుకు రావడానికి పార్క్ ప్రవేశ ద్వారం నందు ఒక



అందమైన నెమలి ఆకారం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే పర్యాటకులు కూర్చోవడానికి గజీబులు,ఓపెన్ జిమ్స్,వాలీబాల్ అడుకోవడానికి అనువైన స్థలం,యోగ చేసుకోవడానికి యోగ సెంటర్,అత్యాధునిక మూత్రశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పార్క్ నందు మొక్కలు ఎండకుండా మరొక బోరు కూడా వేయించడం జరిగింది అని తెలిపారు నియోజకవర్గ పరిధిలోని అన్ని పార్కుల్లో ఓపెన్ జిమ్స్ కూడా ఎర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పార్క్ కు వచ్చే ప్రజలకు కంటికి ఇంపుగా ఉండే విధంగా చర్చిదిద్దడం జరుగుతుంది అని అలాగే పార్కులో సందర్శకులు కూర్చోవడానికి పచ్చిక బయళ్లు కూడా నూతనంగా నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో లింగోజిగూడా డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,రాకేష్ రాగూర్,తోట రాజశేఖర్,భాస్కర్ గంగపుత్ర,తిలక్ రావు,జగన్నాథ్ రెడ్డి,మధుసాగర్, శ్రీకాంత్, ఆశిష్, టీంకు, నరేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలపై ఎమ్మెల్సీ కవిత కి వినతి

**రవీందర్ యాదవ్**

ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 4 శేరి లింగంపల్లి ప్రతినిధి
శేరిలింగంపల్లి దివ్యాంగులు పలు సమస్యలపై ఉద్యమ నేత యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి వారి నివాసంలో వినతి పత్రం అందజేశారు.పింఛన్ పెంపు దివ్యాంగులకి ఆరోగ్య కార్డులు 2016 హక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు అంత్యోదయ కార్డులు ప్రతి దివ్యాంగుడికి దివ్యాంగురాలికి ఇవ్వాలి మండలాల్లో దివ్యాంగుల సంక్షేమ భవనాలు నిర్మించాలని స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి సబ్సిడీ లోన్స్ ఇవ్వాలని బ్యాక్ లాంగ్ పోస్టులు అన్ని శాఖల్లో భర్తీ చేయాలని దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విధంగా శాసనమండలి సమావేశంలో దివ్యాంగుల సమస్యల పై మాట్లాడాలని కోరారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దివ్యాంగుల



అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు జరిగాయని దివ్యాంగుల సంక్షేమానికి కెసిఆర్ఎంతగానో కృషిచేశారన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో రూ.500 గా ఉన్న పింఛన్ కెసిఆర్ ప్రభుత్వం రావడంతో ఎక్కడ లేని విధంగా ప్రత్యేక రాష్ట్రంలో తొలుత రూ.1500,తర్వాత రూ.3,016 మూడోసారి 4,000 కు పెంచారని గుర్తు చేశారు.విద్యాలో ప్రతిభవంతులైన దివ్యాంగ విద్యార్థులకు వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా ప్రీ మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ ఉపకర వేతనాలు అందించారని పేర్కొన్నారు.అంధ బాలికల కోసం ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆశ్రమ పాఠశాలలు నిర్వహించారని బుద్ధిమాంద్యం గల విద్యార్థులకు ఉపకార వేతనాలు ప్రత్యేక పాఠశాలల్లో విద్య ఏటా రూ. 1,000 చొప్పున అందించారని తెలిపారు.స్వయం ఉపాధి కోసం 50 శాతం సబ్సిడీ రుణాలు,వాహనానికి రూ.30 వేల సబ్సిడీ ఉచితంగా ల్యాప్ టాప్ ఉపకరణాలు దివ్యాంగ విద్యార్థులకుఉపకరవేతనాలు అందించారని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 25 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందిస్తే..కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక వికలాంగుల సంక్షేమ శాఖబడ్జెట్ రూ. 20 కోట్ల నుంచి రూ. 83 కోట్లకు పెంచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఫకీర్ సాబ్ హబీబ్ వెంకటరమణ మధు మన్యం సాగర్ రవీందర్ రెడ్డి లింగమ్మ నాగమణి ఊర్మిళ ప్రవీణ్ కుమార్ శ్రీనివాసులు రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్


## దేశంలో అమ్మకాలు సన్నగిల్లాయ్..

### -హోండా కార్స్ ఇండియా ప్రెసిడెంట్ వెల్లడి




న్యూఢిల్లీ : భారత్‌లో వినియోగదారల విశ్వాసం సన్నగిల్లిందని హోండా కార్స్ ఇండియా ప్రెసిడెంట్ అండ్ సిఇఒ టకుయా సుమురా అన్నారు. ప్రతీ నెల కృత్రిమ డిమాండ్ పెరుగుతుందన్నారు. అమ్మకాలు పడిపోవడం ద్వారా డిస్కౌంట్లు పెరగొచ్చని ఆయన ఇటికి ఇచ్చిన ఇంటర్యూలో తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచే దేశంలో అమ్మకాలు మందగించాయని అన్నారు. సార్వత్రిక ఎన్నికలప్పటి నుంచి ఇప్పటి వరకు డిమాండ్ పుంజుకోలేదన్నారు. గతేడాదితో పోల్చితే పరిశ్రమల వద్ద నెల స్టాక్ అదనంగా ఉందన్నారు. గతేడాదితో పోల్చితే డిమాండ్‌లో తగ్గుదల చోటు చేసుకుంటుందన్నారు. దేశంలో డిమాండ్ ఎక్కడా కూడా బలంగా లేదన్నారు.

## అప్రిలియా ఆర్ఎస్ 457 ధర పెంపు



న్యూఢిల్లీ,
స్పోర్ట్స్ బైక్ అప్రిలియా ఆర్ఎస్ 457 ధరను రూ.10 వేలు పెంచుతున్నట్లు పియాజియో వెహికల్ సంస్థ ప్రకటించింది. పెరిగిన ధరలు జనవరి నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఇటాలియన్ పియాజియో గ్రూపునకు చెందిన బ్రాండే అప్రిలియా. ప్రస్తుతం ఈ స్పోర్ట్స్ బైకు రూ.4.2 లక్షల ప్రారంభ ధరతో లభిస్తున్నది.

# వరుసగా నాలుగో రోజు..
# లాభాల్లో ముగిసిన సూచీలు..

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ స్టాక్స్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,036.22 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా పడిపోయింది. తిరిగి కోలుకొని చివరకు లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 80,630.53 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 81,245.39 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 110.58 పాయింట్ల లాభంతో 80,956.33 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి 24,467.45 వద్ద ముగిసింది.ట్రేండింగ్‌లో దాదాపు 2,307 షేర్లు పురోగమించగా, 1,507 షేర్లు పతనమయ్యాయి. మరో 95 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్



గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. సెక్టోరల్ ఫ్రంట్‌లో ఆటో, ఎఫ్ఎంసీసీ ఒక్కొక్కటి 0.7శాతం క్షీణించగా.. ఐటీ, మీడియా ఒక్కొక్కటి 0.5 శాతం, రియాల్టీ, పీయూఎస్ బ్యాంక్ రంగాల షేర్లు 2శాతానికి పైగా లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం లాభపడగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది.

## హీరో మోటో నుంచి విడా వి2 ఇవి స్కూటర్లు

న్యూఢిల్లీ
దేశంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన కంపెనీ హీరో మోటో కార్ప్ కొత్తగా విడా వి2 శ్రేణీలో నూతన స్కూటర్లను విడుదల చేసింది. వీటిని ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిరంజన్ గుప్తా ఆవిష్కరించారు. ఇవి ప్రయాణంలో ఇది తమకు ఓ కీలక మైలురాయి అని నిరంజన్ పేర్కొన్నారు. ఢిల్లీ ఎక్స్‌షోరూం వద్ద హెచ్‌వి2 లైట్ ధరను రూ.96,000గా, వి2ప్లస్ ధరను రూ.1,15 లక్షలుగా, వి2ప్రో ధరను రూ.1.35 లక్షలుగా నిర్ణయించింది. వీటిపై గరిష్టంగా మూడేళ్లు లేదా 30వేల కిలోమీటర్ల వరకు బ్యాటరీ వారంటీ ఉంటుందని తెలిపింది.




# లక్నో కెప్టెన్సీ రేసులో రిషభ్ పంత్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ ఎవరనే దానిపై ఊహగానాలు చెలరేగుతున్నాయి. అయితే వేలంతో అత్యధిక ధర పెట్టి రిషభ్ పంత్ (రూ.27 కోట్లు)ను కోనుగోలు చేసిన ఫ్రాంచైజీ.. అతడినే కెప్టెన్ గా చేసే అవకాశముందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయంపై తాజాగా లక్నో యజమాని సంజీవ్ గోయెంకా మనసు విప్పారు. కెప్టెన్సీ విషయంలో అందరూ ఊహిస్తున్న విధంగానే ఉంటుందని, ఎలాంటి సర్ప్రైజ్ లు ఉండబోవని గోయెంకా పేర్కొనారు. ఈనెల మొదటి, రెండు వారం ముగిసేలోపల సారథి నియామకం ఉంటుందని తెలిపారు. మరోవైపు మెగావేలంలో దాదాపుగా తాము అనుకున్నట్లే కొనుగోలు చేశామని తెలిపారు. పంత్ ను దక్కించుకోవడం కోసం ప్రత్యేక వ్యూహాన్ని రూపొందిచుకున్నామని తెలిపారు. ఢిల్లీ క్యాపిటల్స్ యజమాని పార్థ్ జిందాల్ కి పంత్ తో స్నేహ సంబంధాలున్నాయని, అతడిని దక్కించుకోవడం



కోసం జిందాల్ వేలంలో ఎంతవరకైనా వెళతారని ఊహించానని పేర్కొన్నారు. అప్పటికే శ్రేయస్ అయ్యర్ ను 26.75 కోట్లకు జిందాల్ కొనుగోలు చేయడంతో.. రైట్ టూ మ్యాచ్ సందర్భంగా రూ.27 కోట్ల ధరను పంత్ కు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మరోవైపు పంత్ తమ ఫ్రాంచైజీతో మరో 10-12 ఏళ్లుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సీజన్ లో ఐడెన్ మార్క్రమ్ (దక్షిణాఫ్రికా), మిచెల్ మార్ష్ (ఆస్ట్రేలియా)లలో ఒకరితో కలిసి పంత్ ఓపెనింగ్ చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వేలంలో ముఖ్యంగా లక్నో మిడిలార్డర్ భారత ఆటగాళ్లతో నింపాలని వ్యూహాన్ని రచించుకున్నట్లు తెలిపారు. మరోవైపు వేలంలో తమ ప్రదర్శన పట్ల సంతోషంగా ఉన్నట్లు పేర్కొన్నారు. జట్టు సమతూకంగా ఉందని, మరే జట్టు ఇంత బలంగా లేదని తెలిపారు. ఎనిమిదో స్థానం వరకు బ్యాటింగ్ చేయగల ఆటగాళ్లు ఉన్నారు. అలాగే పేస్ బౌలింగ్ కూడా సమర్థులైన భారత ప్లేయర్లతో నిండి ఉందని వ్యాఖ్యానించారు. తమ టీంలో నలుగురు లీడర్లు ఉన్నారని, రిషభ్ పంత్, మార్క్రమ్‌బీ మార్ష్, పూరన్.. వీరంతా గెలవాలనే తపన కలిగి ఉన్నారని తెలిపారు. ఇక వేలం ముగిసిందని, జట్టు కూర్పు గురించి టీమ్ డైరెక్టర్లు జహీర్ ఖాన్, కోచ్ జస్టిన్ లాంగర్ చూసుకుంటారని వివరించారు. గత సీజన్ లో లక్నోకు కేఎల్ రాహుల్ కెప్టెన్ గా వహించగా.. టీం లీగ్ దశకే పరిమితమైంది.

# దిగజారిన జైస్వాల్, విరాట్ కోహ్లీ ర్యాంకులు..

### నెంబర్ వన్ బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా..!

ఐసీసీ టెస్ట్ ర్యాంకులను బుధవారం ప్రకటించింది. ఆస్ట్రేలియాపై సెంచరీలు చేసిన యశస్వీ జైస్వాల్‌తో పాటు విరాట్ కోహ్లీ ర్యాంకులు దిగజారాయి. జైస్వాల్ ర్యాంక్ నాల్గో స్థానానికి చేరగా.. విరాట్ కోహ్లీ ర్యాంక్ 14వ స్థానానికి పడిపోయింది. ఇక మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ నెంబర్ వన్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 1-0 తేడాతో ఆధిక్యంలో ఉన్నది. పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. పెర్త్ టెస్ట్‌లో యశస్వీ జైస్వాల్ సెంచరీతో కదం తొక్కాడు. 22 ఏళ్ల బ్యాట్స్‌మెన్ రెండో ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో 161 పరుగులు చేశాడు. టెస్ట్ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో జైస్వాల్ 825 రేటింగ్



పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం సెకండ్ ప్లేస్‌కి హ్యారీ బ్రూక్ చేరుకున్నాడు. ఇక విరాట్ కోహ్లీ పెర్త్ టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 100 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 689 రేటింగ్ పాయింట్లతో 14వ స్థానానికి చేరుకున్నాడు.పెర్త్ టెస్టులో రిషభ్ పంత్ బ్యాట్ రాణించలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 37 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం ఒక పరుగు మాత్రమే చేశాడు. అయితే, ర్యాంకింగ్‌లో ఎలాంటి ప్రభావం కనిపించలేదు. ప్రస్తుతం 736 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం టాప్-10లో కేవలం కేవలం పంత్, జైస్వాల్ మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం టెస్ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ 895 పాయింట్లతో ఉన్నాడు. టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నెంబర్ వన్‌గా కొనసాగుతుండగా.. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా టాప్ 10లో ఉన్నారు. ఆస్ట్రేలియాతో ఆడిన తొలిమ్యాచ్‌లో బుమ్రా మొత్తం ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో అశ్విన్‌కు విశ్రాంతినిచ్చారు. అశ్విన్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. స్పిన్నర్ రవీంద్ర జడేజా ఒక స్థానం మెరుగుపరుచుకొని ఆరో స్థానానికి చేరుకున్నాడు.

# స్పోర్ట్స్


## వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్

### అండర్ 19 ఆసియాకప్ 2024లో టీమిండియా ఘన విజయం!

అండర్ 19 ఆసియాకప్ 2024లో భారత్ మరో విజయాన్ని సాధించింది. యూఏఈతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో గెలిచిన భారత అండర్ 19 టీమ్.. సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. గ్రూప్-ఏలో పాకిస్థాన్, యూఏఈ, 



జపాన్‌తో ఉన్న భారత్.. 3 మ్యాచ్‌ల్లో రెండు గెలిచి టేబుల్ రన్నరప్‌గా సెమీఫైనల్ చేరింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ(46 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూఏఈ 44 ఓవర్లలో 137 పరుగులకు కుప్పకూలింది. ముహమ్మద్ రయన్(35) మినహా అంతా విఫలమయ్యారు. భారత బౌలర్లలో యుధజిత్ గుహ మూడు వికెట్లు తీయగా.. చేతన్ శర్మ, హార్దిక్ రాజ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. కేపీ కార్తికేయ, ఆయుష్ మాత్రే తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 16.1 ఓవర్లలో 143 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. వైభవ్ సూర్యవంశీతో పాటు ఆయుష్ మాత్రే(51 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 67 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 6 సిక్సర్లతో అలరించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 1.10 కోట్లు పలికి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ.. ఈ టోర్నీ తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్‌లో ఒక్క పరుగే చేసిన ఈ చోటా సూరీడు.. జపాన్‌తో 23 పరుగులకే వెనుదిరిగాడు. మూడో మ్యాచ్‌లో మాత్రం తన అసలు సిసలు బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు.రాజస్థాన్ రాయల్స్ ఈ చోటీ సూరీడుని కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. 13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో అమ్ముడైన ఆటగాడిగా ఈ బీహార్ కుర్రాడు రికార్డ్ సాధించాడు. అంతేకాకుండా అండర్ 19 క్రికెట్ చరిత్రలోనే అతి పిన్నవయస్కుడిగా కూడా నిలిచాడు. శుక్రవారం జరిగే సెమీఫైనల్లో శ్రీలంకతో భారత్ తలపడనుంది. డిసెంబర్ 10న దుబాయ్ వేదికగా ఫైనల్ జరగనుంది.




# నేను ఆ బ్యాచ్ కాదు..

## నెటిజన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన నిధి అగర్వాల్

బాలీవుడ్ నుంచి చాలా మంది హీరోయిన్స్ టాలీవుడ్ లో సినిమాలు చేసిన విషయం తెలిసిందే.. అలా వచ్చిన వారిలో నిధి అగార్వల్ ఒకరు. బాలీవుడ్ లో మున్నా మైఖేల్ అనే సినిమాలో నటించింది ఈ అమ్మడు. ఆతర్వాత 2018లో వచ్చిన సవ్యసాచి సినిమాతో తెలుగులోకి అడుగుపపెట్టింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఆతర్వాత నాగచైతన్య తమ్ముడు అఖిల్ తో కలిసి సినిమా చేసింది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఇక 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నిధి తన అందాలతో ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ అమ్మడు. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత ఈ చిన్నదనికి వరుస అవకాశాలు వచ్చాయి. అలాగే తమిళ్ లోనూ అవకాశాలు అందుకుంది. తమిళ్ లో శింబు, జయం రవి సరసన సినిమాలు చేసింది ఈ అమ్మడు. అలాగే మహేష్ బాబు మేనల్లుడు అశోక్ సినిమాలో నటించింది. ఇక ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలో అవకాశం అందుకుంది. హరిహరవీరమల్లు సినిమాలో ఈ ముద్దుగుమ్మ నటిస్తుంది. ఇదిలాఉంటే తాజాగా నిధి అగర్వాల్ నెటిజన్ కు దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చింది. సోషల్ మీడియాలో నెటిజన్స్ తో మాట్లాడింది ఈ అమ్మడు. నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చింది. ఈ క్రమంలోనే 'మీకు తెలుగు వచ్చా మేడమ్?' అని ఓ నెటిజన్ అడగ్గా దానికి నిధి అగర్వాల్ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నాకు తెలుగు వస్తుందండీ.. ఎందుకు మీకు ఆ డౌట్ ? 'అందరికీ నమస్కారం' అని చెప్పే బ్యాచ్ కాదు నేను' అనిచెప్పుకొచ్చింది నిధి అగర్వాల్. అలాగే ప్రభాస్ రాజా సాబ్ సినిమా సెట్ లో ఫన్నీ మూమెంట్స్ ఉన్నాయి అని తెలిపింది. అలాగే పవన్ కళ్యాణ్ గురించి చెప్పండి అంటే.."చాలా మంచి వారు. ఆయన ఓ లెజెండ్, పవర్‌ఫుల్ కళ్లు.. ఇలా ఆయన గురించి చాలా చెప్పొచ్చు. ఒక్క మాటలో అంటే కష్టం" అని తెలిపింది నిధిఅగార్వల్.




## జాట్ మాస్ట్ ఫీస్ట్
## గోపీచంద్, సన్నిడియోల్ ఇంట్రెస్ట్ న్యూస్

టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని బీటౌన్ డెబ్యూ ఇస్తున్నాడని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా ఎస్‌డీజీఎంగా రాబోతున్న ఈ చిత్రానికి జాట్ టైటిల్‌ను ఫైనల్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే మాస్ ఫీస్ట్ లోడింగ్ అంటూ మేకర్స్ లాంచ్ చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. బుధవారం సాయత్రం 4:05 గంటలకు ఎక్జయిటింగ్, భారీ అనౌన్స్‌మెంట్ అంటూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బీటౌన్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. రిషి పంజాబి సినిటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు.

# వైరల్ అవుతున్న కీర్తి సురేష్ పెళ్లి కార్డు.

అందాల భామ కీర్తి సురేష్ పెళ్లికూతురు కాబోతుంది. ఈ ముద్దుగుమ్మ పెళ్లి కోసం ఆమె అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కీర్తిసురేష్ ఆంథోనీ అట్చి ను వివాహం చేసుకోనుంది. కీర్తిసురేష్, అతను చాలా కాలంగా ఫ్రెండ్స్. ఆతర్వాత ప్రేమలో పడి.. ఇప్పుడు పెళ్లిపీటలు ఎక్కనున్న. తాజాగా వీరి పెళ్లి తేదీ ఫిక్స్ అయ్యింది. డిసెంబర్ 12న గోవాలో వీరి వివాహ వేడుకలు జరగనున్నాయి. ఈ పెళ్లివేడుకకు కొద్దిమంది అతిథులు, సన్నిహిత కుటుంబం, స్నేహితులు మాత్రమే హాజరుకానున్నారని తెలుస్తుంది. కీర్తి పెళ్లికి సంబంధించిన వివాహ ఆహ్వాన పత్రం బయటకు వచ్చింది. వివాహం వ్యక్తిగత వేడుకగా జరుగుతుందని, అందరి ప్రార్థనలు, ఆశీస్సులు ఉండాలని పత్రికలో పేర్కొన్నారు.ఇంజనీర్ అయిన ఆంథోనీ ఇప్పుడు పూర్తి స్థాయి వ్యాపారవేత్త అయ్యాడు. అతనికి కేరళలో ఆస్పెరోస్ విండోస్ సొల్యూషన్స్ ఉంది. ఇటీవలే కీర్తి తిరుమల శ్రీ వారిని దర్శించుకుంది. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అలాగే పెళ్లి గురించి అప్డేట్ కూడా ఇచ్చింది. కీర్తి వెంట ఆమె తండ్రి సురేష్ కుమార్, తల్లి మేనకా సురేష్, సోదరి రేవతి సురేష్ కూడా తిరుపతికి వచ్చారు.. ఇదిలా ఉంటే 12వ తేదీ ఉదయం హిందూ సంప్రదాయ ఆచారాల ప్రకారం వివాహం జరుగుతుందని తెలుస్తోంది. ఈ వేడుకలో కీర్తి హిందూ తమిళ బ్రాహ్మణ స్టైల్ డ్రెస్‌లో కనిపించనుందని సమాచారం. అతిథులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ కూడా ఉండనుంది. సాయంత్రం మరో ఫంక్షన్ కూడా ఉండనుంది. ఇక రాత్రి క్యాసినో నైట్ పార్టీతో వివాహ వేడుకలు ముగుస్తాయి రీసెంట్ గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆంథోనీతో ఉన్న ఫోటోను షేర్ చేసి కీర్తి పెళ్లి వార్తలపై స్పందించింది. ఇది 15 ఏళ్లుగా కొనసాగుతున్న బంధమని స్పష్టం చేసింది. కీర్తిసురేష్ తెలుగు, తమిళ్ భాషల్లో స్టార్ హీరోయిన్ గా రాణిస్తుంది. తెలుగులో మహానటి చిత్రానికి గానూ కీర్తి ఉత్తమ నటిగా జాతీయ అవార్డును కూడా అందుకుంది. ఈ ముద్దుగుమ్మ బేబీ జాన్‌తో బాలీవుడ్‌లో అరంగేట్రం చేయబోతుంది.





# శోభిత.. చైతూ పెళ్లికి గెస్ట్ లిస్ట్‌లో ఉన్నది వీరే...!

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం ఇవాళ నటి శోభితతో జరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్‌లో వీరి వివాహం పూర్తి సంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు. దాదాపు 8 గంటలపాటు పెళ్లి తంతు జరగనున్నట్లు తెలిసింది. ఇక ఈ వేడుకకు అక్కినేని, దగ్గుబాటి కుటుంబాలతోపాటు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో కలిసి ఈ వేడుకకు హాజరుకాబోతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా అగ్ర కథానాయకులు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్..ఉపాసన, మహేశ్ బాబు..నమ్రత, ప్రభాస్, లేడీ సూపర్ స్టార్ నయనతార, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సహా పలువురు అగ్ర తారలు, దర్శకులు హాజరుకానున్నారు పెళ్లి వేడుకలో భాగంగా ఇటీవలే కాబోయే కొత్త జంటకు హల్దీ వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. చై–శోభిత జంటను ఒకేచోట ఉంచి మంగళస్నానాలు చేయించారు. అనంతరం శోభితను పెళ్లి కూతురిగా ముస్తాబు చేసి మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎరుపు రంగు చీరలో శోభిత మెరిసిపోతున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఇక పెళ్లిలో శోభిత బంగారు జరీ వర్క్‌తో కూడిన కాంచీవరం చీరను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. కాబోయే కోడలికి నాగార్జున ఖరీదైన కారు బహుమతిగా ఇవ్వబోతున్నట్లు తెలిసింది. ఇటీవలే నాగ్ రూ. 2.75 కోట్లతో లెక్సస్ లగ్జరీ కారును కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఈ కారును కొడుకు, కోడలికి గిఫ్ట్‌గా ఇవ్వబోతున్నట్లు సమాచారం. దీంతోపాటు బంగారు ఆభరణాలు ఇలా ఖరీదైన బహుమతులు శోభిత కోసం సిద్ధం చేసినట్లు టాలీవుడ్ సర్కిల్ నుంచి టాక్.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492